
# 8 జిల్లాల్లో భరోసా కేంద్రాల ఏర్పాటు

- వర్చ్యువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర డీజిపి రవి గుప్తా
-మహిళలు,చిన్నారుల సంరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయం : ఎస్పీ రోహిత్ రాజు





సూర్య
www.suryaa.com
బుధవారం 07, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## పల్లెలు అభివృద్ధికి ప్రత్యేక అధికారులు

# కృషి చేయాలి

-జిల్లాలోని 479 గ్రామ పంచాయతీలకు 218 మంది ప్రత్యేక అధికారులు
-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

2 లో..



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - పల్లెలు అభివృద్ధికి ప్రత్యేక అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల విధులపై ఒక రోజు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

## ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్ ముగింపు

-పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజు



2 లో..

## "కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్"తో కేంద్రానికి కనువిప్పు కలగాలి

2 లో..



## మూడు బిళ్ళలు ఆట పేరుతో చోరీ



6 లో..

## కూరగాయల పంటలపై రసాయన మందులు తక్కువగా ఉపయోగించాలి



8 లో..

## ప్రజా ప్రెస్ క్లబ్, గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



3 లో..

## అంగన్వాడి టీచర్ పై వ్యక్తి దాడి



2 లో..

# ‘కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్”తో కేంద్రానికి కనువిప్పు కలగాలి



**– కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై సకల జనులు కేంద్రంపై తిరగబడాలి**

**– విపక్ష, ప్రజా సంఘాల జిల్లా నేతలు**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – కేంద్రంలోని బిజెపి సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న దేశవ్యాపితంగా జరగనున్న కార్మికుల సమ్మె, గ్రామీణ బందును విజయవంతం చేసి కేంద్రానికి కనువిప్పు కలిగించేయాలని విపక్ష పార్టీలు, ప్రజా సంఘాల జిల్లా నేతలు పిలుపునిచ్చారు. సమ్మె, బంద్ ప్రచారంలో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం “శేషగిరిభవన్”లో జగిరిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, ప్రజాపంథా జిల్లా కెచ్చల రంగారెడ్డి, సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వర్ రావు, టిజెఎస్ జిల్లా నాయకులూ మల్లెల రామనాథం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానివి కార్పొరేట్ విధానాలని, దేశ సంపదను, కార్మికు, రైతుల కష్టార్జితాన్ని అదానీ, అంబానీలాంటి కార్పొరేట్ దిగ్గజాలకు కట్టబెడుతూ దేశాన్ని దివాళా తీయిస్తున్నారని విమర్శించారు. రైతాంగానికి ప్రయోజనకరంగా వున్నా ఎఫ్సీఐ, సీసీఐ, నాఫెడ్ వంటి సంస్థలను ఎత్తివేసే కుట్రలు చేస్తోందని అన్నారు,. అశాస్త్రీయంగా నిర్ణయించిన కనీస మద్దతు ధరలవల్ల రైతులు ఏటా రూ.4 లక్షల కోట్లు నష్టపోతున్నారని, సరైన పంటల ప్రణాళిక రూపొందించకపోవడం వల్ల రైతులు పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి దేశంలో ఏర్పడిందని అన్నారు. అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకు అప్పగించి లక్షలాది మంది ఉద్యోగులను, కార్మికులను రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. కార్మిక చట్టాలను పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా మార్పివేస్తోందని అన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రజలు ఏకమై కేంద్రాన్ని నిలదీసి దేశాన్ని రక్షించుకోవాలని ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 16న జరిగే సమ్మె, బందును విజయవంతం చేయాలని కోరారు. విపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు ఏపూరి బ్రహ్మం, చంద్రగిరి శ్రీనివాసరావు, నలిగంటి శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కంచర్ల జమలయ్య, కందగట్ల సురేందర్, లిక్కి బాలరాజు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఫహీమ్, సారంగపాణి, ముద్దా బిక్షం, అమర్లపూడి రాము, జాటోతు కృష్ణ, మోతుకూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ పై వ్యక్తి దాడి

–పరిస్థితి విషమం మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఖమ్మం తరలింపు.

గుండాల, సూర్య (మేజర్న్యూస్)– అంగన్వాడీ టీచర్ పై వ్యక్తి దాడి చేసిన సంఘటన సోమవారం మండలంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సజ్జలబోడు గ్రామ అంగన్వాడీ టీచర్ పై అదే గ్రామానికి చెందిన వ్యక్తి సోమవారం మధ్యాహ్నం ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఆమె కేకలు వేయడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోగా అతను అక్కడి నుండి పారిపోయాడు. తీవ్ర గాయాలతో ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను గుండాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఖమ్మం తరలించి అత్యవసర వైద్యం అందిస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ ను వివరణ అడుగగా దీనిపై ఫిర్యాదు అందలేదని , కేసు నమోదు కాలేదని ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్ ముగింపు



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో హేమచంద్రాపురంలోని జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్లో గత 15 రోజుల పాటు సాగిన జిల్లా ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఆర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 5 ప్లాటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ రవి ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఎస్పీ కి వివరించారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయన్నారు. అక్కడ పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ఎస్బీ సిఐ నాగరాజు, అడ్మిన్ ఆర్ఐ రవి, హోంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 8 జిల్లాల్లో భరోసా కేంద్రాల ఏర్పాటు

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)– మహిళలు,చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా రాష్ట్ర డీజీపి రవిగుప్తా డీజీపి కార్యాలయం నుండి 08 జిల్లాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలను వర్చువల్ గా మంగళవారం ప్రారంభించారు.ప్రధాన కార్యాలయం నుండి జరిగిన ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీపి శిఖా గోయల్, అడిషనల్ డీజీపి సీఐడి మహేష్ భగవత్ ,మల్టీ జోన్-1, 2 ఐజీ తరుణ్ జోషిలు పాల్గొన్నారు. లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్కు వచ్చే వరకూ,పరిహారం ఇప్పించేవరకూ “భరోసా సెంటర్” అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. హత్యాచార కేసులు, పోక్సోచట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు,సైకాలజిస్టు, న్యాయాధికారి, పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతోనే ‘భరోసా’ కేంద్రం పని చేస్తుందన్నారు.బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లలో బాధితులకు వివిధ రంగాలలో నైపుణ్యతను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అనంతరం భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన లీగల్,మెడికల్ , చిన్నారుల కౌన్సెలింగ్ గదులను,స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను ఎస్పీ పరిశీలించారు.ముఖ్యంగా మహిళలు ఒకేచోట అన్ని రకాల చట్టపరమైన సేవలను పొందేటందుకు భరోసా కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, షీ టీం ఇంచార్జి ఎస్సై రమాదేవి, ఏహెచ్ టియూ ఎస్సై శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, రాజువర్మ, 2టౌన్ సిఐ రమేష్, ఎస్సైలు నరేష్, సంతోష్, రవి, పురుషోత్తం, జుబేదా, విజయ, విజయకుమారి, భరోసా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**-గ్రామపంచాయతీ కార్యదర్శికి మెమోరండం అందించిన కార్మిక సంఘాలు**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనాల అమలు చెయ్యాలని భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన మెమోరండం అందజేశారు. ఈ నెల 16న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక కర్షకులు పాల్గొని సమ్మెను విజయవంతం చేసి కార్మికుల ఐక్యతను చాటాలని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి కోరారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను కార్మిక సంఘాలతో కలిసిన అనంతరం, బాల నర్సారెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో మోదీ సర్కార్ కార్మిక చట్టాలను కాలరాస్తుందని విమర్శించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అదేవిధంగా రైతులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16 తేదీన భారతదేశ వ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ బంధుని విజయవంతం చేయాలని కోరారు. ఈ క్రమంలో పదవ తేదీ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దం స్వామి, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు రాయల రాములు,శ్రీనివాస్, రవి పంచాయతీ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన

**-రోడ్డుకు ఇరువైపులా నిలిచిన వాహనాలు**



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడంలేదని పత్తి రైతులు రోడ్డెక్కి రాస్తారోకో చేసిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపురం జిన్నింగ్ మిల్లు వద్ద మంగళవారం జరిగింది . దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీపురంతో పాటు ఇతర గ్రామాలకు చెందిన పత్తి రైతులు తమ పత్తిని జిన్నింగ్ మిల్లు వద్ద విక్రయించేందుకు వెళ్లగా దిగుమతి చేసుకోకుండా క్వింటాకు 10 కిలోలు తారం తీస్తున్నారని ఆవేదనకు గురై రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. నిబంధనలకు విరుద్ధంగా పత్తిని ఎలాంటి తారం లేకుండా కొనుగోలు చేయాల్సిన సిబ్బంది తారం పేరుతో క్వింటాకు 10 కిలోలు తగ్గించి తమకు నష్టాన్ని కలిగించే ప్రయత్నం చేస్తున్నారని, తెచ్చిన పంటను కొనుగోలు చేసుకోవడంలేదని ఆరోపించారు. రైతులు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగడంతో సుమారు కిలోమీటరు మేర రోడ్డుకు ఇరువైపులా వచ్చిపోయే వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రాస్తారోకోలో మండలానికి చెందిన పత్తి రైతులు పాల్గొన్నారు.

## లింగమ్మ మృతదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే పాయం



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని మొండికుంట గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం గౌరవ సలహాదారుడు సుంచు వీరాలు మాతృమూర్తి లింగమ్మ మృతదేహానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమటం నరేష్, యువజన నాయకులు పర్వత నరేష్, కారం శ్రీను, మారోజు కృష్ణమాచారి, కోతుల కృష్ణ, కొప్పుల శ్రీను, కందాలవెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మను మణుగూరు పట్టణ కేంద్రం అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కులం వీరన్న దగ్ధం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ప్రజల చేతిలో ఓడిపోయినప్పటికీ బుద్ధి లేకుండా వ్యవహరిస్తూ, ముఖ్యమంత్రిపై చెప్పు లేపడం, వారి నోటు దురుసు మానుకోకపోతే వర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీర్నాక్ నవీన్, వైస్ ఎంపీపీ కరివేది వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు,చింతల కృష్ణ, పార్టీ మండల, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై ఆరెం పాపారావు ఫిర్యాదు.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) -తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెప్పు చూపిస్తూ బూతులు తిట్టినందుకు గాను మంగళవారం కాంగ్రెస్ ఆదివాసి స్టేట్ కన్వీనర్ ఆరం పాపారావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనే గౌరవం లేకుండా అసభ్య పదజాలాన్ని ఉపయోగించినందుకు బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు మరొకసారి పునరావృత్తమైతే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాల్క సుమన్ కు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పీఎస్ఆర్ ఫాలోవర్ జిల్లా నాయకులు ఆవునూరు గణేష్, మండల నాయకులు పొడుగు రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండూరి రాజీవ్ గాంధీ, యూత్ కాంగ్రెస్ మండలనాయకులు నీలపు రాజశేఖర్ పాల్గొన్నారు.



## మహబూబాబాద్ పార్లమెంటు సీటు నాకే ఇవ్వాలి

-ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు డాక్టర్ శంకర్ నాయక్.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు, పినపాక,కొత్తగూడెం నియోజకవర్గాలలో పనిచేసి గెలిపించుకున్నానని, తెలంగాణ ఉద్యమంలో పనిచేసి కార్మిక సంఘ నాయకుడిగా, ప్రముఖసర్జన్ డాక్టర్ గా, గిరిజన ప్రాంతాలలో అనేక సేవలు చేసిన విషయాన్ని పరిగణలోకి తీసుకొని మహబాద్ పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్లమెంటు సీటు తనకే ఇవ్వాలని ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ నాయకులు, ప్రముఖ సర్జన్ డాక్టర్ శంకర్ నాయక్ ఏఐసీసీ, పీసీసీ, డిసిసి నాయకత్వాన్ని కోరారు. మంగళవారం ఐఎన్టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ భద్రాచలం కొత్తగూడెం జిల్లాలో ఉన్న 5 అసెంబ్లీ సీట్లలో ఆదివాసీలైన నలుగురికి ఇచ్చారని, పార్లమెంటు సీటు బంజారాలకు ఇస్తే న్యాయంగా ఉంటుందని బంజారాలకు చట్టసభలలో ప్రాతినిధ్యం లేదని ఈ అవకాశాన్ని బంజారా బిడ్డనైన డాక్టర్ శంకర్ నాయక్ అను నాకు ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల్లోనే కాకుండా సింగరేణి ఎన్నికలలో కూడా పని చేసి గెలిపించుకున్నానని పార్టీ లైన్లో వుండి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆదేశం ఏదైనా, పాటించి పార్టీ భవిష్యత్తుకు పనిచేశానని తెలిపారు. సీనియర్ నాయకుడైన డాక్టర్ బలరా నాయక్ కు ఎమ్మెల్సీగా ఆకాశమిచ్చి గిరిజన మంత్రిగా చేయాలని కోరారు. భద్రాచలం నుండి ఓడిపోయిన పోదెం వీరయ్య కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తెలిపారు. సమర్థుడైన బంజారా బిడ్డకే మహబూబాబాద్ ఎంపీ సిటీ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సీతక్కకు, భరత్ చంద్ర రెడ్డికి, కోరం కనకయ్యకు తెలిపారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బంజారా ఆదివాసులను బ్యాలెన్స్ చేయాల్సిన అవసరం ఆయనకు ఉందని మహబూబాద్ ఎంపీ సీటు తన ఇవ్వాల్సిందిగా ఆయనకు దరఖాస్తు చేసుకుంటున్నాని తెలిపారు. బంజారా బిడ్డకు సీటు ఇస్తే టిఆర్ఎస్ పార్టీని జిల్లాలో లేకుండా బొంద పెడతామన్నారు. బంజారా బిడ్డకు మాబాద్ ఎంపీ సీటు ఇచ్చి న్యాయం చేయాలని డాక్టర్ శంకర్ నాయక్ కోరారు.సమావేశంలో నాయకులు బానోత్ రాము నాయక్ టీ.ఈశ్వర్ గౌడ్, బానోత్ సుధాకర్ నాయక్, ఇస్లావత్ అభిరామ్, తేజవత్ రవీందర్ నాయక్, ఎ.కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రెస్ క్లబ్, గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, మండల గ్రామీణ వైద్యుల సంఘం సహాయ సహకారాలతో మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న యుపిఎస్ స్కూల్ వద్ద మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మెగా మెగా క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల శ్రేయస్సు కోసం ప్రజా ప్రెస్ క్లబ్, గ్రామీణ వైద్యులు ఇటువంటి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజాక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు చేసిన ఆలోచన పట్ల మండల ప్రజల మన్ననలు పొందుతారన్నారు. ఈ క్రమంలోనే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 245 మంది కి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రసునా మల్టీ స్పెషాలిటీ గుండె వైద్య నిపుణులు శ్రీకర్ మిర్యాల, మల్టీ స్పెషాలిటీ స్త్రీల వైద్యనిపుణులు జి స్వర్ణలత, చిన్నపిల్లల వైద్య నిపుణులు మౌనిక పైడిపల్లి, చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు కొణిదల కార్తీక్, లు పరీక్షలు నిర్వహించి ఉచిత సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్నశెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, యువ నాయకుడు సాయిల నరసింహారావు, రొయ్యల కుమార్, ఆర్ఎంపి యూనియన్ అధ్యక్షులు ఎండి వాహబ్, కార్యదర్శి పృధ్వీరాజ్, జిల్లా నాయకులు ఎండి ఫైజుద్దీన్, గోపీనాథ్, మెడికల్ షాప్స్ సంఘం అధ్యక్షులు దారా సతీష్, ప్రవీణ్, శ్రీనివాసరావు, ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు మహమ్మద్ వసీం అక్రమ్, బజ్జూరి శ్రీనివాసరావు, ముత్యాలరావు, నడ్డి సాయికుమార్, ఉమాకాంత్, గుళ్ళా రాంబాబు, షేక్ ఖాసిం, పరిటాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.





## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి







టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హై స్కూల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో కేపీఎల్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ను బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు. క్రీడల వలన శారీరక దార్యుడంతో పాటు స్నేహాభావాన్ని పెంపొందించవచ్చన్నారు. క్రీడల ద్వారా సమాజంలో మంచి గుర్తింపు క్రీడాకారుడికి ఉంటుందన్నారు. ఈనెల 15 వరకు జరిగే క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం 41 జట్లు తలపడనున్నాయని తెలిపారు. కోరం కనకయ్య ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ కార్యక్రమంలో స్థానిక ఎస్సై గన్ రెడ్డి రమణారెడ్డి, నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, నిర్వాహకులు బోడా మంగీలాల్ నాయక్, రామకృష్ణ, మూడు గణేష్ నాయక్, కత్తుల అఖిల్, సంజయ్, ఇస్లావత్ రెడ్డి నాయక్, భద్రు, సర్దార్, మోకాళ్ళ పోషాలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించిన ఎంపీపీ.



అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్) మండలపరిధిలోని చింతిరిర్యాల క్రాస్ రోడ్డు నుండి చింతిరియాల గ్రామం వరకు బీటీ రహదారి అకాల వర్షాల వల్ల, గోదావరి వరద ప్రవాహానికి పూర్తిగా కొట్టు పోయింది. ప్రజలకు అసౌకర్యం కలగడంతో ఎంపీపీ ముత్తినేని సుజాత సుమారు రూ 6 లక్షల వ్యయంతో నిధులు మంజూరు చేయించి పనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ ఎండి షరీఫ్ ఉద్దీన్, మండల కోఆప్షన్ ఎస్కే ఖదీర్, స్థానిక నాయకులు పున్నారెడ్డి, జోగిరాజు, సతీష్, అనిల్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ముత్తినేని వాసు.



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)-రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ తీరుపై కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముత్తినేని వాసు విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఫామ్ హౌస్ లో ఒక బంట్రోతుల పనిచేసే గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల చేతులలో చెప్పు దెబ్బలు తిన్న తను సిగ్గు లేకుండా, వ్యవహరిస్తూ చెప్పులు తీయడం సరైనది కాదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనే గౌరవం లేకుండా నోటికి వచ్చినట్లుగా దురుసుగా ప్రవర్తించే బాల్క సుమన్ కి ప్రజలే చెప్పులతో కొట్టి బుద్ధి చెప్పే రోజులు వస్తాయని , తాను చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జిల్లా వ్యాప్తంగా అన్ని పాన్ షాపులలో పోలీసుల తనిఖీలు

-గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను

నియంత్రించడమే లక్ష్యం

-ఎస్పీ రోహిత్ రాజు









కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాన్ షాపులలో పోలీస్ అధికారులు ఆకస్మిక దాడులను నిర్వహించారు. గంజాయి,ఇతర మాదకద్రవ్యాలు మరియు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసమే పాన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని తెలిపారు.పాన్ షాప్ యజమానులు గానీ,మరే ఇతర వ్యక్తులు గానీ నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్ధాలను విక్రయించడం,సరఫరా చేయడం లాంటివి చేస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.గంజాయికి బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.

# సంక్షేమ పథకాలు పేదల దరి చేరే విధంగా సమన్వయంతో పనిచేయాలి





-ఎంపీపీ ముక్తి సత్యం

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదల దరిచేరే విధంగా మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో అభివృద్ధిలో వెనుకబడిన గుండాల మండల అభివృద్ధికై మండల స్థాయి అధికారులు విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి వాగబోయిన రామక్క, సాయనపల్లి ఎంపీటీసీ కల్తీ కృష్ణారావు, రోళ్లగడ్డ ఎంపీటీసీ రాజేశ్వరి, ఎంపీడీవో సత్యనారాయణ, వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

-గ్రామపంచాయతీ కార్యదర్శికి మెమోరండం అందించిన కార్మిక సంఘాలు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనాల అమలు చెయ్యాలని భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన మెమోరండం అందజేశారు. ఈ నెల 16న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక కర్షకులు పాల్గొని సమ్మెను విజయవంతం చేసి కార్మికుల ఐక్యతను చాటాలని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి కోరారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను కార్మిక సంఘాలతో కలిసిన అనంతరం, బాల నర్సారెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో మోడీ సర్కార్ కార్మిక చట్టాలను కాలరాస్తుందని విమర్శించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అదేవిధంగా రైతులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16 తేదీన భారతదేశ వ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ బంధుని విజయవంతం చేయాలని కోరారు. ఈ క్రమంలో పదవ తేదీ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం స్వామి, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు రాయల రాములు,శ్రీనివాస్, రవి పంచాయతీ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం వ్యాపారాభివృద్ధికి సహకరించాలి

-రోజు రోజుకి దిగజారిపోతున్న వ్యాపారాలు

-జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే లకు వినతిపత్రాలిచ్చిన పల్లపోతూ, మొరిశెట్టి





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) - జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో వ్యాపారాభివృద్ధికి సహకరించాలని కొత్తగూడెం వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నాయకులు పల్లపోతూ వాసు, మొరిశెట్టి భవాని ప్రసాద్ కోరారు. మంగళవారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రియనక ,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులకు వినతిపత్రాలు అందజేశారు.అలాగే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపిన వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణం అభివృద్ధి రోజు రోజుకి తగ్గిపోతుందని . గతంలో సింగరేణి కాలరీస్ యజమాన్యములో ఉన్న ఉద్యోగస్తులతో, ఊరికి రోజు వచ్చి పోయే చుట్టుపక్కల ఉన్న గ్రామాలలోని ప్రజల పనులతో అన్ని రకాల వ్యాపారాలు చాలా బాగా నడిచేవన్నారు. ఈ మధ్య కొత్తగా వచ్చిన ఆన్ లైన్ , కార్పొరేట్ సంస్థల తాకిడికి చిన్న వ్యాపారులు బట్టలు, కిరాణా,బంగారం, ఎలక్ట్రానిక్స్, టైలరింగ్ , ఎలక్ట్రికల్, ఫాన్సీ, కూరగాయలు, పండ్లు, పూలు, మొబైల్స్ ఇలా చాలా మంది వాళ్ళ వ్యాపారాలను నడపలేక షాప్ లను మూసివేసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేసారు. గత 5 సంవత్సరములలో కొత్తగూడెంలో అభివృద్ధి లేక సుమారు 28,000 మంది సభ్యులు వలస వెళ్లారని, అంటే సుమారు 6,000 కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వెళ్లారని తెలిపారు. ఒకప్పుడు కొత్తగూడెంకు పనుల కోసం వచ్చి మంచిగా వాళ్ళ కుటుంబాలను పోషించుకోవచ్చు అని వలస వచ్చిన రోజులు ఉన్నాయని గుర్తు చేసారు. మరల కొత్తగూడెం కు మంచి రోజులు రావాలని తాము కొంత మంది వ్యాపారస్తులము సమైక్యమై కొత్తగూడెం అభివృదికై ఎమ్మెల్యే, కలెక్టర్ లకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, సింగరేణి అధికారులతో మాట్లాడి పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్స రాజ్ జోకోటియా, అబిద్ హుస్సేన్, గుట్కా మధు, అనూప్ ఖండేల్వాల్, మనీష్ కుమార్ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సూచికలు, సేఫ్టీ బోర్డులు ఏర్పాటు చేయండి..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- రోడ్డు భద్రత సూచికలు, సేఫ్టీ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. మంగళవారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను గడుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి రోడ్డు భద్రత సేఫ్టీ సూచికలు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం నుండి రేగళ్లపాడు వెళ్లే రహదారికి ఎక్కువగా మూలమరుపులు ఉండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని, మూలమరుపులు ఉన్నచోట ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి రోడ్డు భద్రత సూచికలు, సేఫ్టీ బోర్డులు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, దుబ్బాకుల రాము, బోల్లికొండ సత్యనారాయణ, మరకల లక్ష్మారెడ్డి, నాగేశ్వరరావు, పివిఆర్ యూత్, తదితరులు పాల్గొన్నారు.



# ఖబర్దార్ కేంద్ర సర్కారు బడ్జెట్ విషయంలో బీసీలకు అన్యాయం చేస్తే సహించేదే లేదు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ద్వజం**

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (6) :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీ సంక్షేమానికి కేవలం 2,150 కోట్లు కేటాయించి తీవ్ర అన్యాయం చేసిందని బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు . మంగళవారం నాడు జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, బీసీల సంక్షేమానికి కేంద్రం సర్కార్ కేటాయించిన నిధులతో దేశంలోని ఉన్న 75 కోట్ల మంది బీసీలకు కనీసం బిస్కెట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. బీసీల విద్యా ఉద్యోగ ఆర్థిక అభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని ద్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక మొండి వైఖరిని వీడి బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలని , ఆయన కేంద్ర సర్కారును





డిమాండ్ చేశారు. ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని ఆయన కోరారు . బీసీలకు విధించిన క్రిమిలేయర్ విధానాన్ని ఉన్న ఫలంగా ఎత్తివేయాలని, విజ్ఞప్తి చేశారు .అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకి 50 శాతం సీట్లు ఇవ్వాలని , వారు కేంద్ర సర్కారును డిమాండ్ చేశారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ, త్వరలో చేపట్టబోయే జనగణలో కులాలు వారిగా లెక్కల తీయాలని ,అదేవిధంగా బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్ల ఆధారంగా ప్రమోషన్లు కల్పించాలని , పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ రామాచారి,యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు తిరుమలగిరి అశోక్, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం టౌన్ అధ్యక్షులు గద్దె వెంకట రామయ్య, విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహేష్, వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పంప్ హౌస్ లను పరిశీలించిన పంచాయితీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ







**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్** ...పాలేరు మిషన్ భగీరథ పంప్ హౌస్ ను పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా మంగళవారం పరిశీలించారు. తరువాత గురువాయిగూడెం గ్రామంలో మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు. చివరగా జీళ్లచెరువు గ్రామంలో మిషన్ భగీరద పంపు హౌజ్ ప్రాంత మంతా కళియతిరిగి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ లో తగిన నీరు లేదని సాగునీటిని వదలటం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఉన్న నీటి నిలువలను పొదుపుగా వాడుకొంటూ వేసవిలో అన్ని గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తామని అన్నారు. అధికారులు, ప్రజలు సహకరించి నీటిని తగు జాగ్రత్తగా వాడాలని సూచించారు. అనంతరం ఐదు జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నీటి సరఫరాపై అనుసరించాల్సిన విధానాలపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ట్రైనీ కలెక్టర్ సత్య ప్రసాద్ , జడ్పీ సీఈవో అప్పారావు,డీఆర్డీవో పిడి విద్యచందన, సంబంధిత శాఖ అధికారులు నల్గొండ ఈ ఈ వంశీ, సూర్యాపేట ఈఈ శ్రీనివాస్, అరుణ్ రెడ్డి, మహబూబాబాద్ సిఈ లలితా, ఎస్ఈ రాములు, ఇంచార్జ్ కృపాకర్, సిఈ శ్రీనివాస్, చెన్నా రెడ్డి, ఎస్ ఈ సదాశివకుమార్, ఈ ఈ వాణిశ్రీ గణేష్, డిఈ మురళి కృష్ణ ఎంపీడీవో రమాదేవి ఎంపీ ఓ రామచంద్రరావు హర్షవర్ధన్ రాజు, ఏపిఎం అప్పారావు, మిషన్ భగీరథ ఏఈలు రంజిత్ రెడ్డి, వసంత కుమార్, కోటేశ్వరావు , పంచాయతీ కార్యదర్శులు నరేష్, రమ, శశికళ మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలి




**ప్రముఖ కంటి వైద్యులు డా. శ్రీధర్ గౌడ్**

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): ప్రతి ఒక్కరూ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ శ్రీధర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో మీనాక్షి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆళ్ళ పాడు, గోవిందాపురం ఎ తదితర గ్రామాల నుండి కంటి బాధితులు వైద్య శిబిరానికి హాజరైనారు. వైద్య శిబిరానికి వచ్చిన కంటి బాధితులకు డా. శ్రీధర్ గౌడ్ పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 25 మంది కంటి బాధితులకు ఆపరేషన్ అవసరమని గుర్తించారు. ఈ సందర్భంగా డా. శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నట్లుగా ప్రతి ఒక్కరూ సున్నితమైనటువంటి కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. కంటిచూపు మందగించిన, లోపాలు తలెత్తిన కంటి వైద్యులను సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో మీనాక్షి కంటి వైద్య సిబ్బది, గ్రామస్తులు కందుల పాపారావు బొంగరాములు తోటకూర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో బీసీలకు తీవ్ర అన్యాయం

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీ సంక్షేమానికి కేవలం 2,150 కోట్లు కేటాయించి తీవ్ర అన్యాయం చేసిందని బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి కేంద్రం కేటాయించిన నిధులతో దేశంలోని ఉన్న 75 కోట్ల మంది బీసీలకు కనీసం బిస్కెట్లు కూడా రావని ఎద్దేవా చేశారు బీసీల విద్యా ఉద్యోగ ఆర్థిక అభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరిని వీడి బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని కోరారు బీసీలకు విధించిన క్రిమిలేయర్ విధానం ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకి 50శాతం సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ త్వరలో చేపట్టబోయే జనగణలో కులాలు వారిగా లెక్కల తీయాలని అదేవిధంగా బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్ల ఆధారంగా ప్రమోషన్లు కల్పించాలని పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ రామాచారి,యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం టౌన్ అధ్యక్షులు గద్దె వెంకట రామయ్య, విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహేష్, వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్

**మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ మేకపోతుల శ్రీనివాస్**

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-ముదిగొండ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లలోపు గృహ విద్యుత్ వినియోగం ఉన్నటువంటి వినియోగదారులు ఉచితంగా పొందుటకు తమ యొక్క ఆధార్ కార్డును రేషన్ కార్డును మరియు ఫోన్ నెంబర్ను మీ యొక్క కరెంటు నెంబర్ కి అనుసందానం చేసుకోవాలని ముదిగొండ మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ మేకపోతుల శ్రీనివాస్ తెలిపారు. అలాగే మీ ఇంటికి కరెంట్ బిల్లు కొట్టడానికి వచ్చినటువంటి వ్యక్తికి మీయొక్క వివరాలను అందజేసి వారికి సహకరించి గృహ జ్యోతి పథకం ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.





# మూడు బిళ్ళలు ఆట పేరుతో చోరీ

**జగన్నాథపురం క్రాస్ రోడ్ లో దొంగలను పట్టుకున్న పోలీసులు.**
**ఐదుగురును పట్టుకున్న పోలీసులు...**
**పరారీలో మరో నిందితుడు.**
**-బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్న పోలీసులు.**
**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఎసిపి ఎం ఏ రెహమాన్.**









**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వైరా కారులో లిఫ్ట్ ఇస్తా మని చెప్పి మూడు బిళ్ళల ఆట పేరుతో వృద్ధ దంపతుల వద్ద రూ 1.25 లక్షల సొత్తులు చోరీ చేసి పరారైన ఐదుగురు దొంగలను వైరా పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఈ చోరీకి పాల్పడిన వారిలో మరో దొంగ పరారీలో ఉన్నాడు. వైరా పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు చింతకాని మండలం జగన్నాథపురం క్రాస్ రోడ్డు వద్ద టాటా సుమో వాహనంలో ప్రయాణిస్తున్న ఐదుగురు దొంగలను పోలీసులు పట్టుకున్నారు. వైరాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఎయిర్పోర్ట్ చేసిన విలేకరుల సమావేశంలో వైరా సీఐ నునావత్ సాగర్ తో కలిసి ఎసి పి ఎం ఎ రహమాన్ చోరీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన బండారు ఏడుకొండలు. బండారు నాగేశ్వరరావు బండారు అచ్చన్న బండారు తిరుపతిరావు. సత్తెనపల్లి గ్రామానికి చెందిన బిట్ర హనుమంతరావు. లావుడియా శ్రీనివాస్ నాయక్ ఈ చోరీకి పాల్పడ్డారు. వీరిలో బండారు తిరుపతిరావు పరారీలో ఉండగా మిగిలిన అయిదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వీరంతా ఒక బృందంగా ఏర్పడి దొంగతనాలు దోపిడీలు మోసాలకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దొంగతనాలు చేసి పోలీసులకు దొరికిపోతున్నామని తెలంగాణ రాష్ట్రంలో దొంగతనం చేయాలని ఈ దొంగలు నిర్ణయించుకున్నారు. తెలంగాణలో చోరీ చేసేందుకు సత్తెనపల్లిలో శ్రీ ఉమామహేశ్వర ఆటో కన్సల్టెన్సీలో ఏపీ 07 టీవీ 1659 నెంబర్ గల టాటా సుమో వావానాన్నికొనుగోలు చేశారు. ఈ వాహనంలో ఆరుగురు దొంగలు ఈనెల రెండవ తేదీన మధ్యాహ్నం 2-30 గంటలకు వైరా బస్టాండ్ కు వచ్చారు. వైరా బస్టాండులో జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు వాంకుణోతు కేతా నాయక్. బాలీలను చూశారు. బాలి మెడలో ఉన్న బంగారు గొలుసును గమనించారగమనించి ఆ వృద్ధ దంపతులను ట్రాప్ చేశారు. బస్సు కై ప్లాట్ ఫామ్ పై ఎదురుచూస్తున్న ఆ దంపతుల వద్దకు దొంగలు బండారి ఏడుకొండలు లావుడియా శ్రీనివాసరావు నాయక్ వెళ్లి వారితో మాటలు కలిపారు. తాము కారులో కొత్తగూడెం వెళ్తున్నామని జూలూరుపాడు లో మిమ్మల్ని దింపుతామని వృద్ధ దంపతులను బస్టాండ్ బయటకు తీసుకువచ్చి అప్పటికే సిద్ధంగా ఉంచిన టాటా సుమో వాహనములో ఎక్కించారు. ఆ వృద్ధ దంపతులను కారు మధ్య సీట్లో కూర్చోబెట్టారు అనంతరం కారు ప్రయాణం చేస్తుండగానచేస్తుండగానే ముందు రెండు సీట్ల మధ్య ఓ చెక్కను ఏర్పాటు చేసి దొంగలు మూడు బిళ్ళల ఆటను మొదలుపెట్టారు. ముందుగా గీత నాయక్ తో 50 రూపాయరూపాయలు ఆటలొ పెట్టించారపెట్టించి రెండు రెట్లు డబ్బులు వచ్చాయని అతడిని నమ్మించారు. ఆ తరువాత వృద్ధుడితో 5000 రూపాయలు ఆటలో పెట్టించి5000 వేల రూపాయలు పోయాయని వృద్ధుడికి తెలియపరిచారుతెలిపారు. అనంతరం కేత నాయక్ భార్య బాలి మెడలోని బంగారు గొలుసును ఆటలో పెట్టాలని దుండగులు ఒత్తిడి చేశారు. దీంతో కేత నాయక్ తన భార్య మెడలోని బంగారు గొలుసును తీయించి ఆటలో పెట్టాడు. వెంటనే ఆటవేసి ఈ ఆటలో నువ్వు ఓడిపోయామని చెప్పి గొలుసునుకూడా తీసుకున్నారు. కారు తల్లాడ నుంచి సత్తుపల్లి వైపు వెళ్ళటాన్ని వృద్ధ దంపతులు గమనించి జూలూరుపాడు వెళ్ళేది ఇటు కాదని గొడవకు దిగారు. దీంతో దొంగలు ఆ దంపతులను అరిస్తే మిమ్మల్ని కొట్టి చంపుతామని బెదిరించి తల్లాడ లోని సత్తుపల్లి రోడ్ లో కారు నుంచి బయటకు నెట్టేశారు. బంగారు గొలుసులు విక్రయించి ఎవరి వాటాను వారు తీసుకోవాలని దొంగలు భావించారు. అందులో భాగంగా మంగళవారం మరో దొంగతనం చేసి గతంలో చేసిన బంగారు గొలుసును అమ్ముకుందామని ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వస్తుండగా విశ్వసనీయ సమాచారంతో టాటా సుమో లో ప్రయాణిస్తున్న ఐదుగురు దొంగలను చింతకాని మండలం జగన్నాథపురం క్రాస్ రోడ్ వద్ద వైరా సీఐ ఎన్ సాగర్. వైరా తల్లాడ ఎస్సైలు మేడా ప్రసాద్ బి కొండలరావు పోలీస్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. దొంగల వద్ద నుంచి మూడు తులాల బంగారు గొలుసు. మూడుముక్కలాడే మూడు బిళ్ళలు రెండు సెల్ ఫోన్లు టాటా సుమో వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పరారీలో ఉన్న బండారి తిరుపతిరావు కోసం పోలీసులు వ్యాధిస్తున్నారు. ఈ చోరీని ఛేధించేందుకు మూడు రోజులు నిద్రాహారాలు మాని కష్టపడిన వైరా సీఐ సాగర్ వైరా తల్లాడ ఎస్సై మేడ ప్రసాద్ బి కొండలరావు లను వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ ప్రత్యేకంగా అభినందించారు. కేసును ఛేదించిన వైరా తల్లాడ ఎస్ఐలతో పాటు పోలీసు సిబ్బందికి వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా తల్లాడ ఎస్సైలు మేడ ప్రసాద్ బి కొండలరావు పాల్గొన్నారు.

# బీసీ కుల గణనకై క్యాబినెట్ నిర్ణయం అభినందనీయం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రజక సెల్ కన్వీనర్ తమ్మారపు బ్రహ్మయ్య**



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): బీసీ కులగణన పై కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం అభినందనీయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రజక సెల్ కన్వీనర్ తమ్మారపు బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బోనకల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లగా ఎదురుచూస్తున్న బీసీ,ఎంబీసీ కులాల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టడంలో వెనుకబడిన కులాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తోపాటు విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు.బీసీ కుల గణన పూర్తయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ ఎంబీసీలకు సంక్షేమానికై ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం బడ్జెట్ కో దామాషా ప్రకారం వివిధ కులాలకు ఫెడరేషన్ కు బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# ఆట 2024 రాష్ట్ర కార్యవర్గ మరియు జిల్లా శాఖల క్యాలెండర్లను ఆవిష్కరించిన మంత్రులు



**ఖమ్మం సూర్య బ్యూరో:** హైదరాబాద్ సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు మంత్రి డి .శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆట వ్యవస్థాపక అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆట 2024 రాష్ట్ర కార్యవర్గ క్యాలెండర్లను మరియు జిల్లా శాఖల క్యాలెండర్లను ఆవిష్కరణ జరిగింది . ఈ కార్యక్రమంలో ఆట టీం రాష్ట్రా కార్యవర్గ సభ్యుడు కె.యస్ నాయుడు (ఖమ్మం) , గౌర అధ్యక్షులు జనార్ధన్ ( హైదరాబాద్ ) తదితరులు పాల్గొన్నారు

# గత పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు

**మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రం అప్పులు కుప్పగా మార్చారు**
**గత ప్రభుత్వం చేసిన తప్పుకు ఇప్పుడు శిక్ష అనుభవిస్తున్నం**
**జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల్లు దుర్గా ప్రసాద్,జావేద్**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):పది ఏండ్లుగా పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల్లు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్ లు ఆరోపించారు. మంగళవారం స్థానికంగా వారు మాట్లాడుతూ...సోనియా గాంధీ దనికంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పగిస్తే ఖజానా అంతా ఖాళీ చేశారని విమర్శించారు. ఆర్థిక భారం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీని అమలు చేయడం ప్రారంభించిందని అందులో భాగంగా ఆరు గ్యారెంటీల్లో రెండిటినీ విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే మరో రెండు గ్యారంటీలు ఉచిత విద్యుత్ తో పాటు 500 కే గ్యాస్ సిలిండర్ ను పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు కారు కూతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే నేడు పెన్షన్ లు, రైతు బంధు పడటంలో జాప్యం జరుగుతుందని అన్నారు. ఎక్కడికక్కడ కమీషన్లు దండుకుని అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అన్ని ప్రక్షాళన చేసుకుంటూ వస్తుందని అవినీతి అక్రమాలకు తావు లేకుండ ప్రజాపాలన అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మైకులు పట్టుకొని నోటికి ఏది వస్తే అదే మాట్లాడుతున్నారని జిల్లా లో గత ప్రభుత్వంలో ఎంత అవినీతి జరిగిందో మొన్న కాంగ్రెస్ కు పోలైన ఓట్లే రుజువు చేశాయని తెలియాజేశారు. కేంద్రంలో కూడా రాభోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని,గతంలో కూడా కొందరు నేతలు రాష్ట్రంలో కాంగ్రెస్ పని ఖతం అయిందని పిచ్చి కూతలు కూశారని కానీ భారీ మెజార్టీతో ప్రజలు అధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పై జిల్లాలో బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని బిజెపి బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ గెలుపును అడ్డుకొలేవు అని అన్నారు. అసెంబ్లీ లో ఓటమి పాలైన బిఆర్ఎస్ తన ఉనికి చాటుకోవడానికి పనికి మాలిన ఆరోపణలు చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కనుమరుగు అవ్వడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

# సంస్కార హీనుడు బాల్క సుమన్

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోలికొస్తే తాటతీస్తాం.**
**- ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి దయానంద్**



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దూషించిన బాల్క సుమన్ ఓ సంస్కార హీనుడని విమర్శించారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్.మరో మారు ముఖ్యమంత్రి రేవంత్ జోలికొస్తే తాటతీస్తామని హెచ్చరించారు.మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ప్రజలు ఓడించిన వారికి బుద్ధి రాలేదని,అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో రెచ్చిపోయారని,

అదే అహంకారంతో మాట్లాడటం వారి కుసంస్కారాన్ని తెలుపుతుందన్నారు.అహంకారాన్ని సహించలేకనే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని, బి.ఆర్.ఎస్ నాయకులు అవినీతిపై చర్చను పక్కదారి పట్టించడానికే సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కి చెప్పు చూపించడం మీ ఆహంకారానికి నిదర్శనమని,మాటలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాల్క సుమన్ లాంటి నాయకులు మాట్లాడే బాష తీరు మారకపోతే త్వరలోనే జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీకి మరోసారి ఓటుతో బుద్ధి చెప్తారన్నారు.ఇప్పటికైనా పద్ధతులు మార్చుకుని బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజాస్వామ్య బద్దంగా వ్యవహరించాలని హితవు పలికారు.

# బిఆర్ఎస్ ను వీడి టిడిపిలో చేరిన ములకలపల్లి వినయ్ కుమార్





**తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న విధివిధానాలే పార్టీలోకి చేరడానికి కారణం – వినయ్ కుమార్**

మధిర :సూర్య (మేజర్ న్యూస్)

మధిర మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ములకలపల్లి వినయ్ కుమార్ తిరిగి సొంత గూటికి చేరారు.

పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సమక్షంలో ఆయన తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. డా. వాసిరెడ్డి స్వయంగా కండువా కప్పి ములకలపల్లి ని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూప్రజాస్వామిక విలువల పునాదులపై నిర్మితమైన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అధికారమున్నా లేకున్న ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిరంతరం పోరాటంచేసే నాయకత్వ పటిమ, దృఢ సంకల్పం తో పనిచేసే కార్యకర్తల బలమే పార్టీకి కొండంత అండని అన్నారు. ములకలపల్లి వినయ్ కొన్ని కారణాలచేత గతంలో తెలుగుదేశం పార్టీని వీడారని, ప్రస్తుతం పార్టీ నిర్వహిస్తున్న వివిధ ప్రజాహిత కార్యక్రమాల పట్ల ఆకర్షితులై తిరిగి తన మాతృ పార్టీలోకి రావటం అభినందనీయమని పేర్కొన్నారు. కౌన్సిలర్ గా వున్నప్పుడు, మున్సిపల్ ఛైర్మన్, అధికారులతో సత్సంబంధాలు ఏర్పరచుకుని తన వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అవినీతి మచ్చ లేకుండా వార్డు ప్రజల ప్రేమాభిమానాలు పొందారని అభినందించారు. తెలుగుదేశం పార్టీలో వినయ్ కు సముచిత గౌరవం యిస్తామని, పార్టీ పురోభివృద్ధికి వినయ్ సేవలు ఎంతో అవసరమని ఆ దిశగా ఆయన కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ తీర్థం పుచ్చుకున్న ములకపల్లి వినయ్ మాట్లాడుతూ, కొన్ని అనివార్య కారణాలవల్ల పార్టీని వదలి టి.ఆర్.యస్. లోకి వెళ్లాల్సి వచ్చిందని, డాక్టర్ రామనాథం నాయకత్వంలో జరుగుతున్న టిడిపి కార్యక్రమాల పట్ల ఆసక్తి చెంది తిరిగి పార్టీలోకి వచ్చానని, పార్టీ ఆదేశానుసారం సుశిక్షితుడైన కార్యకర్తగా, పనిచేస్తానని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, మధిర రూరల్ పార్టీ అధ్యక్షుడు మార్నేడి పుల్లారావు, పట్టణ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు గద్దల ప్రకాశరావు, తదితరులు మాట్లాడుతూ ములకలపల్లి వినయ్ చేరికను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం బాధ్యులు మేడేపల్లి రాణి, కోనేరు రాణి, పార్వతి పార్టీ నాయకులు గడ్డం రమేష్, వినుకొండ కృష్ణమూర్తి, బోణాల ప్రసాద్, వట్టికొండ రామ్మోహన్ రావు, గుర్రం సుబ్బారావు, మేడా వెంకటేశ్వరరావు, జమ్ముల కోటేశ్వరరావు, ఇంటి చంద్రమౌళి, పత్తిపాటి కృష్ణారావు, కర్నాటి వీరభద్రం, వీరవల్లి కోటేశ్వరరావు, వేల్పులకొండ, పాశం రామనాథం, యడవల్లి నాగభూషణం, మైనేడి జగన్ మోహన్ రావు, దేవభక్తుని వెంకట్, గద్దల నరసింహారావు, గద్దల సుందరరావు, నాగులంచ శ్రీనివాసరావు, వలివెల శ్రీనివాస్, అంగడాల గోపి, గురువులు, వాసిరెడ్డి ఈశ్వర్,ఆనందరావు, చావా రాము, మాధవరావు, స్వామి నాయుడు, వడ్లమూడి సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ లోని తన నివాసం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరు చేరుకుంటారు. అక్కడ చేప పిల్లల పంపిణీ చేపడతారు. ఉదయం 10:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో నూతన పీ హెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం త్వరలో రాబోయే మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే కూడలి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆరెకోడు తండాకు చేరుకుని గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు వెంకటగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తారు. అనంతరం ఒంటిగంటకు గుదిమళ్ల గ్రామంలో నూతన పీ హెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయానికి చేరుకుని.. సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వచ్చి నేరుగా మంత్రిని కలవొచ్చని, సమస్యలు వివరించవచ్చని దయాకర్ రెడ్డి సూచించారు.

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన కుక్కల ప్రసాద్ (50) అనే వ్యక్తి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం కు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో పోస్టుమార్టమ్ ను నిర్వహించారు. మృతుడు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# రైల్వే అండర్ బ్రిడ్జిని పాత రైల్వే గేటు వద్దనే నిర్మించాలి

**డిప్యూటీ తహశీల్దారుకి వినతి పత్రం అందజేసిన ప్రజలు**



**మధిర :సూర్య (మేజర్ న్యూస్)** మధిరలో పాత రైల్వే గేటు వద్దనే ప్రజలందరికీ అనుకూలంగా ఉండేలా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని మధిర పట్టణ ప్రజలు కోరుతు మంగళవారం డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. రైల్వే అండర్ బ్రిడ్జిని గేటు వద్ద నిర్మించాలని కోరుతూ పట్టణ ప్రజలు గతంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరావులకు రాతపూర్వకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు మాట్లాడుతూ మధిరలో ఆర్ఓబి నిర్మించిన సమయంలో ప్రజల రాకపోకలకు అనుగుణంగా ఉండేందుకు పాత రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని పలువురు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. అయితే ఇటీవల పాత రైల్వే గేటు వద్ద కాకుండా కిలోమీటర్ కు పైగా దూరంలో అండర్ బ్రిడ్జిని నిర్మించేందుకు అధికారులు హడావుడిగా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది అని పేర్కొన్నారు. అధికారులు తయారు చేసే ప్రతిపాదనల ప్రకారం అండర్ బ్రిడ్జి నిర్మిస్తే ఆర్ సి ఎం చర్చి ఏరియా గేటు వద్దనే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో


**పాఠశాల సమస్యలను పరిష్కరించాలి**

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: ఏన్కూర్ లోని టి ఎస్ ఆర్ ఎస్, కేజీబివి, పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు . అనంతరం టీఎస్ ఆర్ఎస్ లో సమస్యలను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి డి ఈ ఓ దృష్టికి తీసుకెళ్లారు. డార్మెంటరీ భవనం శిథిలావస్థకు చేరుతుందని స్లాబ్ నుండి పెచ్చులు ఊడి పడుతున్నాయని, 640 మంది విద్యార్థులకు 180 మంది విద్యార్థులకే డైనింగ్ హాల్ వినియోగంలో ఉందని మిగతా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో విద్యార్థులకు రక్షణ పరమైన సమస్యలు ఎదురవుతున్నాయని, ప్రిన్సిపాల్ డీఈవో దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డి ఈ ఓ పాఠశాలలో సందర్శించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలోఉంచుకొని సెలబస్, ప్రత్యేక శిక్షణ, తరగతులనిర్వహణ, ప్రశ్న, జవాబు పత్రాల నమూనాలపై అవగాహన, మధ్యాహ్న భోజనం, స్నాక్స్, తదితర విషయాలపై విద్యార్థులను ఆరాతీశారు. 100 శాతం ఫలితాలు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధనాసిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.









# బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం

**– బాల్క సుమన్ పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు**





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూర్ మాజీ ఎం ఎల్ ఏ బాల్క సుమన్ దిష్టిబొమ్మను మంగళవారం పట్టణంలో ఊరేగించి, స్థానిక రింగ్ సెంటర్ లో కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఎం.ఎల్.ఎ డా. మట్టా రాగమయి ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు చలగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావుల ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ఎంగిలి మెతుకులు తినే బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని. గతంలో అనుభవించిన అధికార మదం తొలగకపోతే , తాము తప్పకుండా తొలగిస్తామని, మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోలికి వస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరుకుళ్ళఅప్పారావు, ధనుంజయ్, శివ వేణు, మందపాటి ముత్తారెడ్డి, పింగళి సామ్యూల్, మానుకోట ప్రసాద్, ఐ శ్రీను, ఉడతనేని అప్పారావు, కమల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతుల ఆందోళన

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిదిలోని సదాశివునిపాలెం,బీమవరం గ్రామాల మధ్య జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను తుంబూరు,బీమవరం,సదాశివునిపాలెం గ్రామాల రైతులు మంగళవారం అడ్డుకున్నారు. తమ పంట పోలాలకు సరైన రహదారి సౌకర్యం లేదని,సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని , అండర్ పాస్ బ్రిడ్జీల ఎత్తు తక్కువగా ఉండటంతో పంట దిగుబడి సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని రైతులు వాపోయారు.గ్రీన్ ఫీల్డ్ అధికారులను రైతులు నీలదీయటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.రైతుల ఆందోళనతో సత్తుపల్లి టౌన్,రూరల్ సి.ఐలు కిరణ్ కుమార్, వెంకటేష్ ల పర్యవేక్షణలో సత్తుపల్లి, కల్లూరు,వేంసూరు ఎస్.ఐ షాకీర్,కుషకుమార్,శ్రావణ్ కుమార్,వీర ప్రసాద్ లు ఉద్రిక్త వాతావరణం జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. వినుకొండ కృష్ణ,మహేష్ రెడ్డి,కాల్నేని రాజేష్ ఆళ్ళ నాగేశ్వరరావు,రాంబాబు,శరత్ పాల్గొన్నారు.



# ప్రత్యేక అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**





ఖమ్మం, (సూర్య బ్యూరో:)గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు అందే సేవలలో ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం విధులను ప్రత్యేక అధికారులు కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులకు, గ్రామ పంచాయతీ విధులు, నూతన పంచాయతీ రాజ్ చట్టం, తదితర అంశాలపై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో సర్పంచ్ ల పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రామాలలో మంచి పరిపాలన అందించే అవకాశం మనకు లభించిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకొని విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపు, అభివృద్ధి పనులు, తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభ, గ్రామ పంచాయతీ తీర్మానాలను స్కాన్ చేసి భద్రపరచాలన్నారు. నేడు గ్రామసభలు నిర్వహించాలని, నేటి నుండి ఈ నెల 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. డ్రై డే కార్యాచరణ చేయాలన్నారు. ఈ నెల 15న ప్రత్యేక గ్రామసభ చేపట్టి, పారిశుద్ధ్య కార్మికుల సన్మానం చేయాలని, యువతను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రత్యేక అధికారులు ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ప్రస్తుత పారిశుధ్య పరిస్థితిని గమనించాలని, చెత్త సేకరణ, ఇంటి వద్ద తడి, పొడి చెత్త వేరు చేయడం , గ్రామాలలో రోడ్డుపై చెత్త వేయకుండా ఉండడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి సరఫరా లీకేజీల లేకుండా చూడాలని, ఓపెన్ బావులను పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మార్కెట్ లలో ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం సంరక్షించే దిశగా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, అలాగే నర్సరీలను పరిశీలించి అక్కడ ఉన్న మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు సైతం ప్రత్యేక అధికారుల పాలనలో స్పష్టమైన మార్పు కనిపించాలని, చిరకాలం ప్రజలు గుర్తుంచుకొనేలా సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, డిఆర్డీవో విద్యాచందన, డివిజనల్ పంచాయతీ అధికారులు ప్రభాకర్, పుల్లారావు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల పంటలపై రసాయన మందులు తక్కువగా ఉపయోగించాలి





**కూరగాయలు సాగు చేస్తున్న పంట పొలాన్ని సందర్శించిన మంత్రి తుమ్మల**

ఖమ్మం (సూర్య బ్యూరో) రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెం గ్రామంలో గిరిజన రైతు బానోత్ కిషోర్ నాయక్ కూరగాయలు సాగు చేస్తున్న టమాట పొలాన్ని రాష్ట్ర వ్యవసాయ, చేనేత మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మంత్రి తుమ్మల మాట్లాడుతూ, కూరగాయల పంటలపై రసాయన మందులు తక్కువగా ఉపయోగించి సాగు చేయాలని కోరారు. వాణిజ్య పంటలలోని ఒకటైన పామాయిల్ సాగు వల్ల రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు. ఆకుకూరలు సాగు చేసే రైతులకు ఆకుకూరలు నిలువ చేయుటకు మార్కెట్లో కొత్తగా వచ్చిన ప్రత్యేకమైన సంచులు ఉపయోగించడం వలన ఆకుకూరలు ఎక్కువ సమయం నిలువ ఉంటాయని అన్నారు. వాణిజ్య పంటలైన కూరగాయలను నిలువ ఉంచి గిట్టుబాటు ధరలకు అమ్ముకునే విధంగా ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి తరలించి అమ్ముకునే విధంగా కొత్తగా మినీ వ్యాన్లపై కేబుల్ ద్వారా ఏసి లను మార్చుకునేటందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తుందని,వాటిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు గండుగులపల్లి లోని తుమ్మల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండలంలోని పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. మండలంలోని సమస్యల పట్ల మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి నట్లు కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, కాకా వెంకటేశ్వర్లు, పంది వెంకటేశ్వరరావు, పొట్రూ వెంకటేశ్వర్లు, మోరంపూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడిలో చోరీ



సూర్యప్రతినిధి ఖమ్మం ఖానాపురం లోని ముత్యాల గుడిలో సోమవారం రాత్రి దొంగలు పడ్డారు అమ్మవారి సంబంధించిన బంగారం గుండ్లు 50,000 నుంచి 60 విలువచేసే వి దొంగలు ఎత్తుకెళ్లారు ఖానాపురం గ్రామ ప్రజలు ఈ దొంగతనాన్ని అరికట్టాలని కోరుతున్నారు రాత్రి పూట ఆకతాయిలు,మందుబాబులు బైకులపై ఇష్టారాజ్యంగా సౌండ్ చేసుకుంటూ తిరుగుతున్నారని ఇటువంటి వాటిని అరికట్టాలని దొంగల్ని చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరుచున్నారు

## రహదారి భద్రత మనందరి బాధ్యత

**– ఎం.వి.ఐ వెంకట పుల్లయ్య**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల సత్తుపల్లి లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకూబ్ అధ్యక్షతన మంగళవారం రహదారి భద్రత మనందరి బాధ్యత కార్యక్రమం పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హాజరై విద్యార్థులకు రహదారి భద్రత , వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ మోహన రావు, శరత్,రహీం,సోమయ్య, రవీంద్ర రెడ్డి,విమల,పద్మజ, రమాదేవి, ప్రశాంతి,చూడామణి,వీనస్ బాబు , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 65 మందికి జరిమానా విధించిన న్యాయస్థానం

**నగరంలో పకడ్బందిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

**అర్ధరాత్రి వరకు అకారణంగా రోడ్లపై తిరుగుతూ న్యూసెన్స్ చేసిన చర్యలు**

**రాత్రి 11 గంటల లోపు దుకాణాలు మూసివేయాలి**

**ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ**

ఖమ్మం (సూర్య బ్యూరో):నగరంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడ్డ 65 మందికి సెకండ్ క్లాస్ స్పెషల్ మేజిస్ట్రేట్ గారు 200 నుండి 1000/- రూపాయల వరకు జరిమానా విధించారని ఖమ్మం టౌన్ ఏసీపి హరికృష్ణ తెలిపారు. నగరంలో బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు అయిన వ్యక్తులకు తదుపరి రోజునే ఉదయం 7:30 గంటల నుండి 8:30 వరకు న్యాయస్థానంలో గౌరవ న్యాయమూర్తి ఎదుట ప్రవేశ పెట్టాడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా రాత్రి 11 గంటల లోపు ఖచ్చితంగా దుకాణాలు మూసివేయాలని లేకుంటే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## కరాటే పోటీల్లో కేజీబీవీ విద్యార్థునుల ప్రతిభ

కరాటే పోటీలలో కస్తూరిబా గాంధీ బాలికల విశ్వవిద్యాలయం విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలను గెలుపొందారు. పెనుబల్లి మండలం సప్తపది ఫంక్షన్ హాల్ ఆవరణంలో ఆదివారం 11వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలను నిర్వహించారు. కేజీబివి పెనుబల్లి విద్యార్థులు కారేటే పోటీలలో పాల్గొని ప్రధమ, ద్వితీయ, తృతియా స్థానాలు సాధించారు. విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్లు బాలకృష్ణ, పంతంగి చందు లను, విద్యార్థునులను ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ వెంకటరమణ, అధ్యాపకులు, కేజీబీవి జూనియర్ కళాశాల సిబ్బంది, శుభాకాంక్షలు తెలియజేశారు.



## భువనగిరి ఎస్సీ హాస్టల్ విద్యార్థుల మృతిపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి

**–పిడిఎస్యు జిల్లా కోశాధికారి గణేష్**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– భువనగిరి ఎస్సీ హాస్టల్ విద్యార్థినుల మృతి పై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని పిడిఎస్యు జిల్లా కోశాధికారి జే గణేష్ డిమాండ్ చేశారు. శనివారం రాత్రి భువనగిరి ఎస్సీ హాస్టల్ విద్యార్థులు గాదే వైష్ణవి, కోడి భవ్య ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత 15 రోజుల క్రితం హాస్టల్ వంట గది కేంద్రంగా జరిగిన పలు అసాంఘిక కార్యకలాపాలు గురి%శీ%చి భవ్య ప్రశ్నించటం జరిగిందని అప్పుడే అధికారులు సరిగా స్పందించి ఉంటె ఇలా జరిగి ఉండేది కాదన్నారు. ఈ వంట గది ఘటన, అధికారులు అలసత్వం పై విచారణ జరిపి వాస్తవాలు వెలికి తీయాలని కోరారు. విద్యార్థిని భవ్య కాళ్ళు, చేతులు, మెడ , ఇతర శరీరబాగలపై పంటి తో చేసినటువంటి లోతైన గాయాలు ఉన్నాయని ఇది ఆత్మహత్య కాదు ఇది ఉద్దేశ పూర్వకంగా చేసిన హత్యని విద్యార్థుల తల్లిదండ్రులు అనుమాన%శీ% వ్యక్తం చేస్తున్నారన్నారు. వీటిపై ఉన్నతాధికారులు దృష్టి సారించింది వాస్తవాలు వెలికి తీసి బాధ్యులను కఠినంగా శిక్షించి, ఇటువంటి ఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రెక్కాడితే గాని డొక్క నిండని పేద వర్గానికి చెందిన పిల్లలు ఇలా అర్థాంతరంగా జీవితాన్ని కోల్పోయి విషాదాన్ని మిగల్చడం ఆ రెండు కుటుంబాలకు తీవ్ర నష్టం జరిగినందున ప్రభుత్వం వెంటనే వారికి ఒక్కొక్క కుటుంబానికి రూ 50 లక్షలు ఎక్స్ గ్రేషియా అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## బాల్క సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు

**–టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)– బీఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హెచ్చరించారు. చెప్పులతో కొట్టినా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గులాబీ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. ఫ్రస్టేషన్లో ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించే నేతలను తన్ని తరిమేసే పరిస్థితి తెచ్చుకోవద్దని వార్నింగ్ ఇచ్చారు. 10 సంవత్సరాలు తెలంగాణను పాలించింది ఇలాంటి చిల్లర గాళ్లా అని ప్రశ్నించారు. ఈ చిల్లరగాళ్ల మాటలను ప్రజలు పట్టించుకోవద్దని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అండ్ టీం ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. రెచ్చగొట్టే మాటల ద్వారా తమను అభాసుపాలు చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని తమ ప్రభుత్వం బీఆర్ఎస్ అవినీతిని మొత్తం బయటికు తీస్తుందని హెచ్చరించారు. గులాబీ నేతలు విద్వేషం, విషం చిమ్మే పనులు చేస్తున్నారని.. వారిపై తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. కేసీఆర్, కేటీఆర్ బలుపుతోనే బీఆర్ఎస్ను ఎన్నికల్లో ఓడించారని, ఇప్పటికైనా కేటీఆర్ అండ్ టీం ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హెచ్చరించారు.

## రోడ్డు త్రవ్వారు... నిర్మించడం మరిచారు



సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్)– సుజాతనగర్ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుండి గ్రామపంచాయతీ వరకు వెళ్లే రోడ్డు మార్గాన్ని గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు నిర్మాణం కోసం త్రవ్వారు. తాసిల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న బొడ్డు కేశవరావు ఇంటి ఎదురుగా కొంత దూరం రోడ్డు నిర్మాణానికి త్రవ్వి నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ అప్పటినుండి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. నిత్యం అనేక వాహనాలు మండల కేంద్రానికి 10 గ్రామాల ప్రజల రాకపోకలు జరుగుతూ ఉంటాయి. నిత్యం రద్దీగా ఉండే ఆ రోడ్డుపై నిర్మాణం చేపట్టకపోవడంతో దుమ్ము ధూళి లేచి చుట్టుపక్కల ఇళ్లపై పడి దుర్వాసనతో శ్వాస కోస వ్యాధులతో అనారోగ్యానికి గురవుతున్నారు. రోడ్డుపై గుంటలు ఏర్పడి కంకరా రాళ్లు తేలి ఉండటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురై కిందపడి గాయాలైన సందర్భాలు అనేకం ఉన్నాయి.ఈ ప్రధాన రహదారిపై నిత్యం ప్రజాప్రతినిధులు అధికారులు ప్రయాణిస్తున్న వారికి ఈ రోడ్డుపై ఏమాత్రం పట్టించుకోకపోవడంతో అక్కడ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం చుట్టుపక్కల ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డుపైకి వచ్చి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని లేని పక్షంలో ఆందోళనకు సిద్ధమవుతామని సుజాతనగర్ మండల ప్రజలు కోరుతున్నారు.

## సులానగర్ పిహెచ్సిలో మెడికల్ విద్యార్థులకు శిక్షణ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )– కమ్యూనిటీ మెడిసిన్ క్లినికల్ పోస్టింగ్ లో భాగంగా కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోకాళ్ళ వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై వనిత ఆధ్వర్యంలో కొత్తగూడెం మెడికల్ కాలేజీ రెండవ సంవత్సరం ఎంబీబీఎస్ వైద్య విద్యార్థులు రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ అయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ కి శిక్షణ నిమిత్తం మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏ ఏ సీజన్లో ఎలాంటి వ్యాధితో రోగులు వస్తారో వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాయిలో ఎలాంటి వైద్య సేవలు అందుతాయి అనేదానిమీద క్షేత్రస్థాయిలో పారామెడికల్ సిబ్బందితో ఎలాంటి వైద్య సేవలు అందుతున్నాయో అడిగి తెలుసుకోని మెడికల్ విద్యార్థులకు శిక్షణలో భాగంగా వివరించారు.ఈ సందర్భంగా వారు ఫార్మసీ ల్యాబ్ ని లేబర్ రూమ్ ని లేబర్ వార్డుని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ తో పాటు డాక్టర్ రోహిత్,డాక్టర్ గోపాల్, హెల్త్ ఎడ్యుకేటర్స్ భద్రమ్మ, అమ్మణి, లక్ష్మి, కృష్ణవేణి, స్థానిక వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం

లక్ష్మి దేవిపల్లి, సూర్య (సూర్య మేజర్) – మండలపరిధిలోని హమాలీ కాలనీలో నివాసం ఉండే కారింగుల రాజు(33), ఆటో నడుపుతూ జీవనం సాగించే వాడు. ఇటీవల పని ఒత్తిడి వలన గుండె పోటు వచ్చి హాఠాన్మరణం చెందారు. అతని భార్య ఉష భర్త మరణం తో ఇద్దరు ఆడపిల్లలని పట్టుకుని ఎలా బతకాలనీ గుండె బాదుకుంది. వీరికి ఇద్దరు కూతుర్లు వర్షిత, హరిణి లు ఉన్నారు. తండ్రి మరణం తో పిల్లల భవిష్యత్ ఆగమ్య గోచరం అవుతుందని విషయం మిత్రుల ద్వారా" బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్" వ్యవస్థాపకులు పులి దేవేందర్ తెలుసుకుని ఇంటికి పెద్ద దిక్కు గా వుండే రాజు మరణంతో శోకసంద్రంలో వున్న ఉష బాధను, తండ్రి లేడనీ ఏడుస్తున్న కూతుళ్లకు మనో ధైర్యం ఇవ్వడానికి పిల్లల చదువుల నిమిత్తం రూ 10వేలు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ లోని మిత్రుల ద్వారా డొనేషన్స్ సేకరించి మంగళవారం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు చెలకల పెల్లి శివ, మెరుగు అశోక్, పుప్పాల సంతోష్ ,రాజు కరుణశ్రీ, శ్రీను రవిచంద్ర ల ద్వారా వారి నివాసానికి వెళ్లి పిల్లలకు వారి కుటుంబ సభ్యులకు సహాయాన్ని అందజేశారు. ఫౌండర్ పులి దేవేందర్ మాట్లాడుతూ గతంలో ఈ ఫౌండేషన్ ద్వారా నిరుపేద పిల్లలు విద్య ఉద్యోగాల కోసం డొనేషన్ చేశామని, భవిష్యత్ లో అందరి సహకారం తో మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తామని తెలిపారు. అనంతరం రాజు బార్య ఉష మాట్లాడుతూ ఈ సహాయం చేసిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు చెలకపల్లి శివ, రాజేష్,పుప్పాల సంతోష్,రమేష్,రాజు,కరుణ శ్రీ,రవి చంద్ర లతో పాటు రాజు కుటుంబ సభ్యులు బొందమ్మ, సుధ లు పాల్గొన్నారు.



## కొత్తగూడెం వ్యాపారాభివృద్ధికి సహకరించాలి

**–రోజు రోజుకి దిగజారిపోతున్న వ్యాపారాలు**

**–జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే లకు వినతిపత్రాలిచ్చిన పల్లపోతూ, మొరిశెట్టి**





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో వ్యాపారాభివృద్ధికి సహకరించాలని కొత్తగూడెం వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నాయకులు పల్లపోతూ వాసు, మొరిశెట్టి భవాని ప్రసాద్ కోరారు. మంగళవారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రియనక ,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులకు వినతిపత్రాలు అందజేశారు.అలాగే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపిన వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణం అభివృద్ధి రోజు రోజుకి తగ్గిపోతుందని . గతంలో సింగరేణి కాలరీస్ యజమాన్యములో ఉన్న ఉద్యోగస్తులతో, ఊరికి రోజు వచ్చి పోయే చుట్టుపక్కల ఉన్న గ్రామాలలోని ప్రజల పనులతో అన్ని రకాల వ్యాపారాలు చాలా బాగా నడిచేవన్నారు. ఈ మధ్య కొత్తగా వచ్చిన ఆన్ లైన్ , కార్పొరేట్ సంస్థల తాకిడికి చిన్న వ్యాపారులు బట్టలు, కిరాణా,బంగారం, ఎలక్ట్రానిక్స్, టైలరింగ్ , ఎలక్ట్రికల్, ఫాన్సీ, కూరగాయలు, పండ్లు, పూలు, మొబైల్స్ ఇలా చాలా మంది వాళ్ళ వ్యాపారాలను నడపలేక షాప్ లను మూసివేసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేసారు. గత 5 సంవత్సరములలో కొత్తగూడెంలో అభివృద్ధి లేక సుమారు 28,000 మంది సభ్యులు వలస వెళ్లారని, అంటే సుమారు 6,000 కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వెళ్లారని తెలిపారు. ఒకప్పుడు కొత్తగూడెంకు పనుల కోసం వచ్చి మంచిగా వాళ్ళ కుటుంబాలను పోషించుకోవచ్చు అని వలస వచ్చిన రోజులు ఉన్నాయని గుర్తు చేసారు. మరల కొత్తగూడెం కు మంచి రోజులు రావాలని తాము కొంత మంది వ్యాపారస్తులము సమైక్యమై కొత్తగూడెం అభివృదికై ఎమ్మెల్యే, కలెక్టర్ లకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, సింగరేణి అధికారులతో మాట్లాడి పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్స్ రాజ్ జోకోటియా, అబిద్ హుస్సేన్, గుట్కా మధు, అనూప్ ఖండేల్వాల్, మనీష్ కుమార్ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎచ్సిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని శిరీష

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జేవీఎల్ శిరీష మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు మాతా శిశు సంరక్షణ సేవలపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గర్భిణీ స్త్రీలను త్వరితగతిన గుర్తించి వారికి అన్ని రకాల పరీక్షలు చేపించి హైరిస్క్ ప్రెగ్నెన్సీ లను త్వరగా గుర్తించి సురక్షితమైన ప్రసవం జరిగేటట్లు చూడాలని ఈ విషయంలో గర్భిణీ స్త్రీలకు ఇచ్చే వైద్య సేవలపై ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుకృత, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, అసాంక్రమిక వ్యాధుల ( ఎన్ సి డి )జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధు వరుణ్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్యా నాయక్, ఆరోగ్య విస్తరణ అధికారులు హరికృష్ణ భద్రు, సూపర్వైజర్లు వీసం శకుంతల, గుజ్జ విజయ, నాగు బండి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యల్ని బాల్క సుమన్ వెనక్కి తీసుకోవాలి




**– శాసనసభ్యులు కోరం కనకయ్య**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – సీఎం రేవంత్ రెడ్డి పై చెప్పు చూపిస్తూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హెచ్చరించారు. స్థానిక కోరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోరం కనకయ్య, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్ మాట్లాడుతూ శాసనసభలో సభ్యత్వం లేని బాల్క సుమన్ సీఎం పై చెప్పు చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. స్లిప్పర్లు వేసుకుని తిరుగుతూ బట్టలు సైతం కోన లేని స్థితిలో ఉన్న బాల్క సుమన్ టిఆర్ఎస్ పార్టీలో చేరి భూకబ్జాలు, గుండా గిరి చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించాడని వారు అన్నారు. జూట మాటలు మాట్లాడింది మేము కాదని పదేళ్లు పరిపాలించిన కేసీఆర్ జూట మాటలు మాట్లాడింది ఆయనే నని అది తెలుసుకొని మాట్లాడాలని వారు కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటికి తాగునీటికి డోకా ఉండదని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నీటితో సస్యశ్యామలం చేస్తామని టేకులపల్లి మండలం లోని రోళ్లపాడు చెరువు వద్ద,సీతారామ ప్రాజెక్టును స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభోత్సవం చేసి పట్టించుకోలేదని, అంతేకాకుండా సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి వేరే ప్రాంతానికి తరలించక పోయి మోస మాటలు మాట్లాడింది కెసిఆర్ అని గుర్తుంచుకోవాలన్నారు. సీతారామ ప్రాజెక్టును కోట్ల రూపాయలతో మొదలుపెట్టి ఈ ప్రాంత ప్రజలను మోసం చేసినందుకే ఉమ్మడి జిల్లా నుంచి టిఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికలలోతరిమికొట్టారని వారు అన్నారు. వేలాది కోట్ల రూపాయలతో కూలిపోయే కాలేశ్వరం ప్రాజెక్టును కట్టి వందల కోట్ల రూపాయల దండుకున్నది కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు కాదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని స్వాగతించి బ్రహ్మరథం పట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తుండడంతో ప్రజలు ఆనందిస్తున్నారని తెలిపారు. ఉద్యమ పార్టీ గా అవతరించి యువత బలిదానాలతో సబ్బండ వర్గాల త్యాగాలతో గద్దెకి గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు పాలించి త్యాగమూర్తుల నెత్తుటి కూడు తిన్నదని అన్నారు. ప్రజలతోటే ప్రయాణం చేస్తూ ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా డబల్ బెడ్ రూములు నిర్మించకుండా, పేదవారికి కొత్తగా రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వకుండా 10 ఏళ్లు పాలించిన కేసీఆర్ పార్టీని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ ప్రాంతాల్లో తిరగనీయకుండా తరిమి కొట్టాలన్నారు. కెసిఆర్ పదేళ్ల ప్రభుత్వ పాలనలో ఆయన ఆయన కుటుంబ సభ్యులు బాల్క సుమన్ లాంటి భజన పరులు చేరి అవినీతి అక్రమాలు చేస్తూ ప్రజలకు దూరమయ్యారని అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా డిపాజిట్లు రాకుండా ఓడిపోయిన స్థితిని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా కాకముందే ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఆరోగ్య రూ 10 లక్షల వైద్యం అమలు అవుతుండగా ఆడపడుచులకు, రూ 500 లకు గ్యాస్, 200 ఉచిత కరెంటు ఇవ్వబోతున్న తరుణంలో కెసిఆర్ ఆయన కుటుంబ సభ్యులు భజనపరులు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి బలి కావలసి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాఫర్,నాయకులు ధనియాకుల రామారావు,గింజల నర్సిరెడ్డి, అక్కిరాజు గణేష్, ఇల్లందు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బడుగు సాంబమూర్తి, సీనియర్ నాయకులు బోల్లసూర్యం, చిల్లా శ్రీనివాసరావు, ఎంపీటీసీ మండల రాము, కాకాటిభార్గవ్, వళ్ళాల రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులను ఎత్తివేయాలి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) రాష్ట్ర నేతలు సి.వై.పుల్లయ్య, ఆవుల అశోక్, హనుమంతరావు, జి అశోక్,గడ్డం లక్ష్మణ్, నూనావత్ శ్రీను తదితరులపై ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్ అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నేతలు ఈసం శంకర్ వాంకుడోత్ అజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో పార్టీ జాతీయ మహాసభల సందర్భంగా వాల్ రైటింగ్ రాస్తున్న సందర్భంలో రెస్టారెంట్లో ఉన్న కొద్దిమంది అరాచక వాదులు తమ పార్టీ నేతలపై దాడి చేశారని అన్నారు. ఖమ్మం సిపి సునీల్ దత్ తమ పార్టీ నేతలపై దాడి చేసిన వారిని వదిలేసి దొంగే, దొంగ అన్న చందంగా తమ పార్టీ నేతల పై కేసు పెట్టి జైలుకు పంపించడం విడ్డూరంగా ఉందన్నారు. నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కొరకు, పేద ప్రజల తరపున కొట్లాడే సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) పార్టీ నేతలపై రౌడీ షీటర్లు, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులని సంభాషించడం తగదన్నారు . తమ పార్టీ నేతలపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజా పందా నాయకులు తెల్లం రాజు, పూనెం లక్ష్మయ్య, సనప కిషెందర్, మోకాళ్ళ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఉద్యాన పంటలపై మొగ్గు చూపాలి

**– వ్యవసాయ శాఖ విస్తరణాధికారి కొమరం లక్ష్మణ్ రావు**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ ప్రభుత్వం నియంత్రిత సాగు విధానానికి అధిక ప్రాధాన్యతనిస్తూనే ఉద్యాన పంటల సాగుకు కూడా ప్రోత్సాహం కల్పిస్తోందని ఏఈఓ లక్ష్మణరావు తెలియజేశారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామంలో ఆయన రైతులు సాగు చేస్తున్న వంగ,నిమ్మ మామిడి, ఎర్రచందనం తోటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న నేలలు, నీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏ ఏ పంటలకు ఏ నేలలు అనుకూలమో నిర్ణయించి ఆ దిశగా అధికార యంత్రాంగం రైతులను చైతన్యపరుస్తోందన్నారు. ఇప్పటివరకు ఉన్న సాగు విస్తీర్ణాన్ని మరింతగా పెంచేందుకు చర్యలు చేపట్టి, ప్రస్తుత సీజన్‌లో ప్రతి మండలంలో అదనంగా పండ్లు, కూరగాయలు, ఆకు కూరలను సాగు చేసేలా కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఉద్యానసాగు విస్తీర్ణం పెంపులో భాగంగా ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలను అం దించి రైతులను అటువైపు మళ్లించేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పండ్లు, కూరగాయల పంటల సాగులో రైతులు అవలంభించాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో రైతులుశ్రీరామ్ వెంకట రమణ,శ్రీరామ్ రమేష్, శ్రీరామ్ రామారావు, శ్రీనివాసరావు, శివ ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.



# సాధారణ కాన్పులు అయ్యే విధంగా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించాలి..

**–వైద్యశాలలో ఆశాడే..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) – వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో సంచరించి ప్రభుత్వ వైద్యశాలల్లో అందుతున్న సౌకర్యాలు, సాధారణ కానుపులు అవశ్యకత గర్భిణీ స్త్రీలకు వివరించి సాధారణ కాన్పులు అయ్యే విధంగా ప్రోత్సహించాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక, తన్మై సూచించారు. మండల పరిధిలోని ఎర్రగుంట పీహెచ్సీలో మంగళవారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు ఆశాడే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఆశాలు ప్రతినెల చేయవలసిన పనుల గురించి, సబ్జెక్టులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జనని సంరక్షణ యోజన పథకంపై అవశ్యకత, మాతా శిశు మరణాలను తగ్గించడం, ప్రతినెల గర్భిణీ స్త్రీల నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. విటమిన్ ఏ కార్యక్రమం ఈనెల 13 నుండి 19 వరకు కొనసాగుతుందని, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఈ నెలలోనే ఉంటుందని, మార్చి 3 తేదీన పల్స్ పోలియో కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీదందన్నారు. అనంతరం జాతీయ కుష్టి వ్యాధి నిరోధక దినోత్సవంలో భాగంగా వైద్య సిబ్బంది అశాలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూలమ్మ, కృష్ణయ్య, ఎస్తర్ రాణి, జయలక్ష్మి, నాగేశ్వరరావు, శారారాణి, రామదాసు, చంద్రకాంత, పొన్నారి, లక్ష్మి, వాణి, పుష్పరాజ్యం, జ్యోతి, భవాని, నాగజ్యోతి, ప్రేమలత, ఆశాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 14వ విడత ఉపాధి హామీ పథకం

**–సామాజిక తనిఖీ పాల్గొన్న జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – ఉపాధి హామీ పథకంలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మంగళవారం ఎంపీపీ సోయం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని ఒకటి పది 2021 నుండి 31 3 2023 వరకు మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులు తనిఖీ చేసి గ్రామ సభలు నిర్వహించి ప్రజా వేదికలో ప్రెసిడెంట్ అధికారి ఎన్ రవి సమక్షం లో నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలోనే ఈ క్రమంలోనే హరితహారంలో నాటిన మొక్కలు 10 శాతం వరకు మొక్కలు పాడైపోయాయని వెంటనే మొక్కలను నాటాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మస్టర్లలో దిద్దుబాటు ఉంటే సహించేది లేదని జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ దిశలోనే రూ 16,500 లు రికవరీ వచ్చిందని వీటిలో పెనాల్టీలు ఎనిమిది వేల రూపాయలు రాగా పూర్తి ఆడిట్ లో రూ 6 కోట్ల 77 లక్షలు కాగా దీనిలో మెటీరియల్ కు రూ 2 కోట్ల 62 లక్షల అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఆర్ సి హెచ్ నాగేశ్వరరావు, ఏపీవో సుధాకర్, ఎస్ ఆర్ పి ఓ సురేందర్, ఏవివో రమణ, క్వాలిటీ కంట్రోల్ అధికారి వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దు



**– సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ నాయక్**

పినపాక, సూర్య ( మేజర్ న్యూస్) – ఆశాలు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యా నాయక్ సూచించారు. మంగళవారం పినపాక మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దుర్గా భవాని ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గా భవాని మాట్లాడుతూ కుటుంబ సంక్షేమం ఆరోగ్య సేవలతోనే ప్రతి ఆశ కార్యకర్త తమ పరిధిలోని ప్రతి ఇంటిని రోజుకు 30 నుంచి 40 ఇల్లు సర్వే చేయాలని ఆదేశించారు. కీటక జనత వ్యాధులపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉంటూ దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది అంకితభావతంతో విధులు నిర్వర్తించి జిల్లాలో గుర్తింపు వచ్చేలా చూడాలన్నారు. మలేరియా వ్యాధి గురించి వివరించారు. ప్రతి రోజూ ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చేసి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులను నిర్మూలించవచ్చన్నారు. ఈ సమావేశంలో సిహెచ్ ఓ పద్మ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ కబర్దార్

**–బాల్క సుమన్ పై ఫైర్ అయిన మాజీ మంత్రి బలరాం నాయక్.**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తీవ్రస్థాయిలో మాజీ మంత్రి బలరాం నాయక్ ఫైర్ అయ్యారు. మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చిన మాజి మంత్రి మొక్కులు చెల్లించుకున్న అనంతరం, పాత్రికేయులతో మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు... బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి, సీఎంకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడితే వాస్తవాలు తెలుసుకోకుండా చెప్పులతో కొడతాం అని వ్యాఖ్యలు చేయడం బాల్క సుమన్ కే చేతనవుతుందా? బాల్క సుమన్ వాస్తవాలు తెలుసుకో నీవు ఒక్క చెప్పు చూపిస్తే నీ మీదికి 10 చెప్పులు చూపుతాం జాగ్రత్త బిడ్డా అని బలరాం నాయక్ హెచ్చరించారు. తెలంగాణ మా ఎంపీలు అందరు కలసి తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఉద్యమం చేసిన చరిత్ర మాకు ఉంది. తెలంగాణ ఏర్పాటు కావాలని మా సోని అమ్మ ను ఒప్పించితే తెలంగాణ ఇచ్చింది మా సోనియా గాంధీ అమ్మ అని అన్నారు... వాస్తవాలు తెలుసు కోకుండ అసభ్యకరమైన మాటలు, ఒళ్ళు బలిసిన మాటలుమాట్లాడుతావా? ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడమని తీవ్రస్థాయిలో ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, తమ్ముళ్ల వెంకటేశ్వరరావు( టీవీ) , నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి చింతి రాల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి గ్రామాలలో దుస్తులు పంపిణీ

**–ఆదివాసి ప్రజలతో మమేకమైన సత్యమార్గం యూత్ సర్వీసెస్ సేవ దృక్పథం**

**–సొసైటీ చైర్మన్ శ్రీలక్ష్మి...**



చర్ల, సూర్య (మేజర్ న్యూస్) – ఆది వాసీలకు బాసటగా నిలిచి తమదైన శైలిలో సేవా దృక్పథాన్ని సత్యమార్గ యూత్ సర్వీస్ సొసైటీ చైర్మన్ శ్రీ లక్ష్మి కోశాధికారి నగేష్ సాటుతున్నారని పలువురు కీర్తిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రంపాడు చెన్నాపురం గ్రామాలలో నివసిస్తున్న సుమారు 150 కుటుంబాలకు మూడు జతలు చొప్పున దుస్తులు, చెప్పులు చిన్నపిల్లలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు ఆయా కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. మారుమూల ఆదివాసీ గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు సరిగా లేవని తెలుసుకొని ఖమ్మం హైదరాబాదు నగరాలలో దాతల ద్వారా సేకరించిన దుస్తులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న అంగనవాడి, ప్రైమరీ పాఠశాల విద్యార్థులతో సంస్థ చైర్మన్ శ్రీలక్ష్మి మమేకమై మాట్లాడారు. అంగనవాడి నిర్వహణకు భవనం లేని దుస్థితిని గమనించి వారు చలించిపోయి అంగనవాడి నిర్వహణకు షెడ్డు నిర్మాణం కోసం అయ్యే ఖర్చులు ఏర్పాటు చేపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యువత మడకం చందు ,జోగయ్యలు మాట్లాడుతూ విద్యాసంస్థలు సరిగా లేకపోవడంతో మా గ్రామాల చిన్నారులు చదువుకోవడం ఇబ్బంది అవుతుందని వారు తెలిపారు. చదువుకున్న విద్యార్థులకు సైతం పుర ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదని ఎన్జీవో చైర్మన్ కు వారు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను కలిసినప్పుడు ఈ విషయమై చర్చిస్తానని ఆమె హామీ ఇచ్చారు. మరుముల ఆదివాసి గ్రామాల లో ఆదివాసీలు పడుతున్న ఇబ్బందులను టీవీలలో పేపర్లో చూడడం తప్ప స్వయంగా చూడడం మొదటి సారీ అని, ఇక్కడ పరిస్థితులు హృదయ విదారకంగా ఉన్నాయని ఆమె వాపోయారు అన్నారు. వీలైనంతవరకు తనకు తోచిన సహాయ సహకారాలు తమ సంస్థ ద్వారా ఆదివాసి గ్రామాలకు అందిస్తానని ఆమె తెలిపారు. అయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సత్యమార్గం వాలంటీర్ దొడ్డి హరినాగ వర్మ, బాలు, గ్రామ పెద్దలు జోగయ్య పదం సింగయ్య , కల్మ నందయ్య, మడకం చందు జోగయ్య గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.



## టిహబ్ సేవలను వినియోగించుకోవాలి

**– ఎంపీపీ గుమ్మడి గాంధీ**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వ వైద్యశాలలో టీహబ్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ సూచించారు. మంగళవారం ఆయన పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న టీ హబ్ సేవలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో పేద ప్రజలకు ఉచితంగానే వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టులు సైతం అందిస్తున్నట్లుగా తెలియజేశారు. సుమారు 80 టెస్టులు ఉచితంగా అందిస్తున్నట్లుగా తెలిపారు. ఈ టెస్టులను ప్రైవేట్ ల్యాబ్ లో చేయించినట్లయితే సుమారు ఐదు నుంచి పదివేల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉందన్నారు. కానీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచితంగానే అందిస్తుందన్నారు. స్వయంగా తానే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీపీ షుగర్ టెస్టులు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. పినపాక మండలంలో వైద్యశాఖ అధికారులను ఆయన అభినందించారు. గ్రామాల్లో హెల్త్ క్యాంపులకు సైతం ప్రజలు సహకరించాలని ఎంపీపీ కోరారు.

## గంజాయి విక్రయిస్తే చర్యలు తప్పవు

**–గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్గుం**



**గుండాల సూర్య (మేజర్ న్యూస్)–** నిషేధిత గంజాయిని మండలంలో ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని కిరాణా షాప్ లు, పాన్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, నిషేధిత గంజాయి విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఎవరైనా రహస్యంగా గంజాయి విక్రయించినట్లయితే పోలీసులకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిరాణా షాపుల్లో చాక్లెట్లు కొంటున్నారా.. ఒకసారి చెక్ చేసుకోండి..!

**– సీఐ శివ ప్రసాద్**

పినపాక,సూర్య (మేజర్ న్యూస్) – కిరాణా షాపుల్లో చాక్లెట్లు కొంటున్నారా మనం తినే చాక్లెట్లేనా లేక మత్తెక్కించే గంజాయి చాక్లెట్లా చూసుకోవాలని సిఐ శివప్రసాద్ సూచించారు. మంగళవారం రాత్రి జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం పినపాక మండలం ఈ బయ్యారంలో సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో దుకాణాల తనిఖీ నిర్వహించారు. దుకాణాల్లో అమ్మే చాక్లెట్లను పరిశీలించారు. గంజాయి చాక్లెట్లను విక్రయిస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. యువతను లక్ష్యంగా చేసుకొని ఈ దందా కొనసాగించేందుకు అక్రమార్కులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కానీ వారి ప్రయత్నాలను పోలీస్ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ చిత్తు చేస్తున్నారన్నారు. అయితే యువతతో పాటు వారి తల్లిదండ్రులు ఈ గంజాయి చాక్లెట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత, చిన్నపిల్లలు తెలియకుండా ఈ చాక్లెట్లు కొనుగోలు చేసి తింటే వాటికి బానిసలై భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనన్నారు. గంజా చాక్లెట్లను దుకాణాల్లో విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# మేడారం జాతరకు సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యం...

**– భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు ) పేరిట ఒక ప్రకటన విడుదల**




చర్ల /వెంకటాపురం సూర్య మేజర్ న్యూస్)– భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు పార్టీ డివిజన్ కార్యదర్శి వెంకటేష్ మంగళవారం లేఖ విడుదల చేశారు ఆ లేఖలో ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలకు ఆదివాసి ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలు వచ్చి ఆరాధ్య దైవంగా పూజిస్తారు ఆదివాసి ప్రజలపై కాకతీయ రాజులు అధిక పనులు విధించి వాటిని చెల్లించాలని ఒత్తిడి చేశారు ఆ పన్నులు మేము చెల్లించలేమని సమ్మక్క సారలమ్మలు ఆ రాజుకు వ్యతిరేకంగా పోరాడుతూ అసువులు బాసారు అప్పటినుండి ఆదివాసి ప్రజలంతా సమ్మక్క సారలమ్మలను ఆరాధ్య దైవంగా పూజిస్తారు వారి పోరాటాన్ని గుర్తు చేసుకోవడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఆదివాసి ఆచార సాంప్రదాయాలతో వారిని స్మరించుకుంటారు ఆదివాసీలలో ఉన్న ఈ సెంటిమెంటును ఆసరాగా చేసుకుని ఆదివాసీలు చేసుకుని ఈ పండుగను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని ఆదివాసీల పాత్రను నామమాత్రం చేసింది మేడారం జాతరకు నాలుగు రాష్ట్రాల నుండి కోటికి పైగా ప్రజలు వస్తున్నారు. ఈ భక్తుల ద్వారా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి ఈ నిధులను ఆదివాసి ప్రాంతాల్లోనే ఖర్చు చేసి అభివృద్ధి చేయవచ్చు కానీ ఈ నిధులను దారి మళ్ళించి స్థానిక ఆదివాసీలకు నిర్లక్ష్యం చేయడంతో వారు మరింత పేదలుగా మారుతున్నారు.మేడారం జాతరకు వచ్చే భక్తులకు ప్రభుత్వం ముందు దృష్టితో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి కానీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి ప్రభుత్వం సమయం దగ్గర పడుతున్న క్రమంలో జాతర పనులను కాంట్రాక్టుకు ఇచ్చింది వాళ్ళు నిర్లక్ష్య వైఖరితో పనులను నత్తనడక పనులు నడిపిస్తూ నాసిరకం పనులను చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ తెగిపోయాయి వాటిని రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారు జాతరకు వస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం పారిశుధ్య పనులు మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో పాటు ఏ పని పూర్తికాక పోవటంతో జాతరకు వచ్చిన ప్రజలు అసౌకర్యాలకు గురి అయ్యి వెనక్కి తిరిగిపోతున్నారు ప్రజల నుండి ఒక ప్రక్క పన్నులు వసూలు చేస్తూ కాబట్టి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలి భక్తులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పూర్తిగా ఆదివాసి ప్రాంతాల సంప్రదాయాలతోనే చేయాలి, హిందూ సాంప్రదాయాలైన లడ్డు పులిహోర లాంటివి కాకుండా బెల్లం ప్రసాదం ఇవ్వాలి జాతర అయిన వెంటనే ఆ ప్రాంతంలో ప్రభుత్వం బాధ్యత వహించి నిధులు కేటాయించి జబ్బులు రాకుండా శుభ్రం చేయాలి జబ్బు పడిన వారికి తగిన చికిత్స అందించాలి జాతర పనులు కోసం విడిచిపెట్టిన పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలి. పంట పొలాల్లో బ్రాందీ సీసాలతో పాటు రకరకాల వ్యర్థ పదార్థాలు అన్నింటిని తీసివేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకుని చేయించాలి పలు రకాల డిమాండ్లతో ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఫిబ్రవరి 16 దేశ వ్యాప్త సమ్మె తో కేంద్ర బీజేపీ ,మోడీ విధానాలను తిప్పికొడ దాం.

**– ఎ.జె.రమేష్,పద్మ ల పిలుపు**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 16 దేశ వ్యాప్త సమ్మె తో కేంద్ర బీజేపీ ,మోడీ విధానాలను తిప్పికొడ దామని ఎ.జె.రమేష్,పద్మ ల పిలుపునిచ్చారు. మంగళవారం సి ఐ టి యూ కార్యాలయం పాల్వంచ లో అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ ప్రాజెక్ట్ నాయకురాలు అచ్చమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశం లో సి ఐ టి యూ ,అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శులు ఎ.జె.రమేష్, జిలకర పద్మ లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రం లో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్ ,ఎన్ హెచ్ ఆర్ ఎం ,మధ్యాహ్న భోజనం పథకాలకు బడ్జెట్ లో నిధులను క్రమేపీ తగ్గిస్తూ ప్రైవేటీకరణ కి మార్గం సుగమం చేస్తున్నారనన్నారు. ఈ చర్యలకు వ్యతిరేఖంగా ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్త సమ్మె జరుగుతుందని అన్నారు.ఈ పథకాలను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యోగులకు భద్రత లేకపోగా,ఈ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న దళిత,గిరిజన,వెనుకబడిన వర్గాల లబ్ది దారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని,ఈ సమస్యలపై లబ్ది దారులను కూడా కల్పుకొని ఉద్యమం చేయాలని,దీనిలో భాగంగా ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్త సమ్మె జరుగుతుందని ఎ. జె.రమేష్,పద్మ లు పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్,పట్టణ కన్వీనర్ కె.సత్య,అంగన్వాడీ టీచర్స్, హెల్పర్ స్ యూనియన్ పాల్వంచ ప్రాజెక్ట్,సెక్టార్ నాయకులు అచ్చమ్మ,రమ్య,అచ్చి, శ్రీదేవి.భాను తదితరులు పాల్గొన్నారు.



## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ ఢిల్లీలో మహాధర్నా

**–యూత్ జేఏసీ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ ఎస్సీ వర్గీకరణ సాదనే లక్ష్యంగా 5,6న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని మాదిగ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షులు డా,పిడమర్తి.రవి ఆద్వర్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోని డా,బిఆర్.అంబేడ్కర్ విగ్రహం ముందు మహాధర్నా చేపట్టారు.మహాధర్నాలో భద్రాద్రి కొత్తగూడెం టిఎం యూత్ జేఏసీ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ సోమవారం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టకుండా బిజెపి కేంద్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు.తొమ్మిది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం వర్గీకరణకు కట్టుబడి ఉందని మాదిగ లను మభ్యపెడుతూ వస్తుందని దుయ్యబట్టారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మాదిగల ఓటు బ్యాంకుని వాడుకోవాలని చూస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ మాదిగలు తగిన బుద్ది చెబుతారని తెలిపారు.ఈ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోదుగు జోగారావు, గద్దల నాగేశ్వరరావు, వినాయక రావు, మైసా ఉపేంద్ర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను ఐక్యంగా జయప్రదం చేయండి



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) – కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను, ఖండిస్తూ అసంఘటిత కార్మిక శ్రమను కార్పొరేట్ శక్తులకు దోషిపెడుతున్న విధానాలపై ప్రతిఘటిస్తూ ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను ఐక్యంగా జయప్రదం చేద్దామని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మణుగూరు సిపిఎం కార్యాలయంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ జేఏసీ కార్మిక సంఘాల సదస్సులో మణుగూరు ఏరియా కార్మిక సంఘాల నాయకులు ఆర్ లక్ష్మీనారాయణ, జీవి రావు, సుధాకర్ (ఏ ఐ టి యూ సి ), బ్రహ్మాచారి,గద్దల శ్రీనివాస్, టి కృష్ణయ్య (సి ఐ టి యూ ) ఎండి రాసుద్దిన్, (ఐ ఎఫ్ టి యూ ) పూసల భద్రం (టి ఎన్ టి యూ సి ) జన్నయ్య ( ఐ ఎఫ్ టి యూ ) గైని నాగేశ్వరరావు ( ఐ ఎఫ్ టి యూ )హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను కార్పొరేట్ సంస్థలకు కొమ్ముగాస్తు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలని దిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని వారు చేస్తూ హిందూ రాజ్య స్థాపనే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ ఎజెండాను ముందుకు తీసుకెళ్తూ రైతాంగాన్ని కార్మిక వర్గాన్ని కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కార్మికులు, కార్మిక వర్గ నాయకులు జి.సంజీవరావు కె. గురుమూర్తి. జి శ్రీనివాస్, తుపాకి రాములు, ఎం రవి కె వీర్రాజు టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మార్చురీలో గుర్తుతెలియని మృతదేహాన్ని భద్రపరిచిన పోలీసులు...

**–మృతుడి ఆచూకీ తెలుసుకోవడానికి ప్రయత్నాలు.....**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పోలీసులు మంగళవారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో గుర్తుతెలియని మృతదేహాన్ని భద్రపరిచారు. అతని ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఆదివారం రాత్రి సదరు వ్యక్తి పాల్వంచ బస్టాండ్ ప్రాంగణంలో సొమ్మసిల్లి పడిపోయి ఉండగా స్థానికులు గుర్తించి పాల్వంచ సీఐ వినయ్ కుమార్ కు సమాచారం అందించారు. స్పందించిన సీఐ తన సిబ్బందిని ఆదేశించారు. పోలీసులు, స్థానికులు అతనిని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అప్పటినుండి చికిత్స పొందుతున్న అతను మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతదేహాన్ని ఆసుపత్రి మార్చురీలో ఉంచి అతని ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. మృతుడి వయసు సుమారు 34 సంవత్సరాలు ఉంటుందని, బక్క పల్చగా ఉన్నాడని, నల్లని జుట్టు నల్లటి గడ్డం, చాతిపై పుట్టుమచ్చలు కలిగి ఉన్నాడని, యాష్ కలర్ నైట్ ప్యాంటు, నీలిరంగు గళ్ళ చొక్కా ధరించి ఉన్నాడని పోలీసులు గుర్తించారు. మృతుడి ఎత్తు 5.7 అడుగులు ఉంటుందని, చామన చాయ రంగులో ఉంటాడని , అతడిని గుర్తించగలిగిన వారు,తెలిసినవారు, బంధువులు పాల్వంచ టౌన్ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని టౌన్ ఎస్ఐ బాణాల రాముకోరారు.



# ఆయిల్ ఫామ్ దేశీయ రైతులను ఆదుకోవాలి

*గిట్టుబాటు ధర కల్పించి, జీవనోపాధి కి భరోసా ఇవ్వాలి*

*దిగుమతి సుంకాలు పెంచాలి*

*డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజం ను రూపొందించాలి*

*విదేశీ పోటీ నుంచి దేశీయ రైతులను ఆదుకోవాలి*

*దేశీయ ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి లేఖ రాసిన ఎంపీ నామ నాగేశ్వరరావు*



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** దేశీయంగా ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కోరారు. ఎంపీ నామ ఈ మేరకు ప్రధాన మంత్రి కి ప్రత్యేకించి, లేఖ రాశారు. ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించిన వయబిలిటీ మద్దతు ధరను సవరించడం ద్వారా ఆయిల్ పామ్ రైతులకు లాభదాయ కమైన ధర కల్పించి, వారి జీవనోపాధికి భరోసా కల్పించి, ఆదుకోవాలన్నారు. దేశీయ ఆయిల్ ఫామ్ రైతులను రక్షించడానికి సీపీవో (క్రూడ్ పామ్ ఆయిల్)పై దిగుమతి సుంకాలు విధించడం ద్వారా దేశీయ రైతులనుఅదుకోవచ్చని నామ పేర్కొన్నారు. దేశంలో ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధిని సాధించడానికి, రైతుల జీవనోపాధి మెరుగు పడాలంటే "డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజం"ను రూపొందించి, దిగుమతి సుంకాలను మళ్లీ విధించాలన్నారు. తద్వారా అనవసరమైన విదేశీ పోటీ నుండి దేశీయ ఆయిల్ పామ్ రైతుల జీవనోపాధిని కాపాడటానికి అవకాశం ఉంటుందని చెప్పారు. సాగు ఖర్చు కవర్ అయ్యేలా సీపీవో ధరను టన్నుకు రూ. 1,20,000 గా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారని నామ మోడీ దృష్టికి తీసుకెళ్లారు. సీపీవో సుంకం రహిత దిగుమతులు దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ , ఇతర ఆయిల్ సీడ్స్ రైతులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని లేఖలో నామ పేర్కొన్నారు. మే 2022 నెలలో టన్నుకు రూ. 23,635 ఉన్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ ( ఎఫ్ఎఫ్ బి ) ధర అక్టోబర్ 2023 నాటికి రూ. 12,100 కి పడిపోయిందన్నారు. ఫలితంగా %జూూా% ధరలు టన్నుకు రూ. 1,45,000/- నుండి రూ. 74,000కిపడిపోయాయని, గతంలో 49 శాతంగా ఉన్న దిగుమతి సుంకాలుఊహించని విధంగా ఏప్రిల్ 2022 నాటికి సున్నాకి చేరాయని, ఇది రైతులకు భారీ నష్టాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. 2017 సంవత్సరంలో ఆయిల్ పామ్ రైతులు ప్రతి టన్ను ఎఫ్ఎఫ్ బికి రూ. 13,000 చొప్పున ఆయిల్ పామ్ సాగు ఖర్చును పరిగణనలోకి తీసుకున్నారని, కానీ ఇప్పుడు ఎరువులు , ఇతర ఇన్‌పుట్ ఖర్చులు 100 శాతం కంటే ఎక్కువ పెరిగాయని చెప్పారు. ప్రతి టన్ను ఎఫ్ఎఫ్ బి ఉత్పత్తి వ్యయం రూ. 18,000 కి పెరిగిందన్నారు. కానీ దురదృష్టవశాత్తు ప్రభుత్వ వయబిలిటి మద్దతు ధర చాలా తక్కువగా ఉందన్నారు.

సాధ్యత ధర ఫార్ములాలో ఉప-ఉత్పత్తుల (గింజలు) విలువను కలిగి ఉండదని, బాధ్యత ధర ఒఇఆర్ లో 19 శాతం ఉంటుందని, దీని వల్ల రైతులకు భారీ నష్ట%శీ% కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఇప్పుడు ఒఇఆర్లో 19.32 శాతం లో 14.54 శాతం వాటా, ఉప-ఉత్పత్తులలో (గింజలు) 75.25 శాతం వాటా ఇవ్వబడుతోందని, ఇది మొత్తంగా ఒఇఆర్లో22శాతానికి దగ్గరగా వస్తుంది కాబట్టి, ప్రభుత్వం ప్రకటించిన విధంగా 19 శాతం కాకుండా దాదాపు 22 శాతం ఉండే ఉప- ఉత్పత్తుల విలువను చేర్చాలని నామ కోరారు. అంతేకాకుండా, ఎంఓయూ షరతులను వర్తింపజేయకుండా భవిష్యత్తులో సీపీవో ధరలను పెంచిన తర్వాత కూడా ప్రస్తుత ధర సూత్రం వలె గింజల వాటాను చేర్చడం ద్వారా వయబిలిటీ ధర సూత్రాన్ని కొనసాగించాలని రైతులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించి, వయబిలిటీ ధరను సవరించడానికి , సాగు ఖర్చును కవర్ చేయడానికి లాభదాయకమైన ధరను ప్రకటించడానికి అన్ని వాటాదారులతో నిర్వహించే సమావేశానికి పిలవాలని ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రధాన మంత్రి ని కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 6 గత పది సంవత్సరాలుగా ప్రాథమికోన్నత పాఠశాల పోలిశెట్టి గూడెం నందు ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసిన నాగటి ప్రసాదరావు దంపతులను పోలిశెట్టిగూడెం గ్రామ ప్రజలు విద్యా అభిమానులు పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఇటీవల జరిగిన బదిలీలలో నాగటి ప్రసాదరావు ప్రాథమికోన్నత పాఠశాల పొన్నెకల్లు ఖమ్మం రూరల్ మండలంకు బదిలీ అయినారు ప్రసాదరావు పోలిశెట్టి గూడెం పాఠశాల యందు దాదాపు 1000 మొక్కలకు పైగా పెంచి పాఠశాలను హరితవనంగా తీర్చిదిద్దారు విద్యార్థులను చక్కటి క్రమశిక్షణలో విద్య బోధన అందించారు ఎవరు చేయలేని అద్భుతమైన సేవ చేసిన ఈ విద్యా తత్పరుని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించినారు వీడ్కోలు సభగా 5 ఫిబ్రవరి 2024న పాఠశాల యందు పలువురు గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు మహిళలు ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డివిఎన్. ప్రసాద్ గ్రామ సర్పంచ్ అల్లం పద్మావతి వడ్డే రామయ్య కళ్యాణపు రామారావు సత్యనారాయణ రెడ్డి మాధవరెడ్డి అప్పారావు మాసారపు శ్రీనివాసరావు, వడ్డే బాబు, షేక్ యాకూబ్, మామిడాల వెంకటేష్, షేక్ సైదా, అంగన్వాడి టీచర్ నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. జయరాజు ఉపాధ్యాయులు ఎండి ఖయ్యూం, కె. కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని పూర్తి ఖర్చులతోటి మానవతావాదిగా వడ్డే వెంకటేశ్వర్లు తన సొంత ఖర్చులతో నాగటి ప్రసాదరావు చేసిన సేవలను చిరస్మరణీయమని ఎంత సన్మానించిన తక్కువేనని ఈ గ్రామానికి ప్రసాదరావు కృషి వల్ల గ్రామ పాఠశాల జిల్లాలోనే ఉన్నతాధికారులు సందర్శించి అవాక్కయ్యారని జిల్లా కలెక్టర్ సైతం ప్రసంసించడం జరిగిందని ఎంత మంది అధికారులు ఎన్నికల సందర్భంగా వచ్చినపుడు ఈ పాఠశాల స్థితిగతులు చూసి పర్యావరణాన్ని చూసి ముగ్ధులై ఎవరి ఈ పాఠశాల ని ఇలా అభివృద్ధి చేశారని ప్రశ్నించినప్పుడు ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగటి ప్రసాద్ రావు గారు నిరంతరం కృషి చేశారని వేసవి కాలంలో సైతం ఈ చెట్లను ఎంతో ప్రేమగా పెంచారని పూల మొక్కలతో ఆహ్లాదకరంగా పిల్లలను ఈ పాఠశాలను చూసి ఆకర్షితులై ఈ పాఠశాలలో జాయిన్ కావడం జరిగిందని ఈ పాఠశాల ప్రతిష్టను విలువను హరితవనాన్ని రక్షిస్తూ గ్రామానికి వన్నె తెచ్చే విధంగా పలువురు ప్రశంసలు పొందుతూ అనేక అవార్డులు పొందుతూ ఇటీవల కాలంలో కరోనా సమయములో సైతం 250 మంది వలస కూలీలకు తన సొంతంగా బియ్యము కూరగాయలు సరుకులు అందించారని పాఠశాల అభివృద్ధితో పాటు పిల్లలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పిల్లల కోసం ష టీ షర్ట్స్ దాతలు ద్వారా అందించారని నిరంతరం క్వాలిటీ విద్యాబోధన కొనసాగించారని స్టేట్ టీం లో సందర్శించినప్పుడు మండల టీంలు సందర్శించినప్పుడు ప్రసాదరావు అడ్మినిస్ట్రేషన్ విధానాన్ని చూసి అధికారులు సైతం అభినందించారని తెలియజేశారు ఇటీవల కాలంలో ప్రసాద్ రావు బెంగళూరులో సామాజిక సేవలో డాక్టర్ అవార్డు గ్రహీత అని జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఎక్సలెంట్ అవార్డులు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ నుంచి రాష్ట్రస్థాయి అవార్డులు ఇంకా ఎన్నో రకాలైన 16 రకాల అవార్డులను కైవసం చేసుకొని పలువురి మనలను పొందారని జిల్లాలో ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయుడు ఈ పాఠశాలలో పనిచేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని కానీ బదిలీల కారణంగా మా పాఠశాల నుండి ఇదే ఖమ్మం రూరల్ మండలంలోని పొన్నెకల్లు గ్రామానికి బదిలీ కావడం మా దురదృష్టంగా భావిస్తున్నామన్నారు నాగటి ప్రసాదరావు ఈ పాఠశాలలో అనేకమంది గ్రామస్తులను పెద్దలను చైతన్యవంతం చేసి పాఠశాలకు కావలసిన అనేక సదుపాయములను వనరులను సమకూర్చుకున్నారని తెలియజేశారు ఈ పాఠశాలలో జెండా దిమ్మె నిర్మించడం టాయిలెట్స్ నిర్మించడం వాటర్ ట్యాంక్ నిర్మించడం రోడ్లు నిర్మించడం ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తి చేయడం గేటు ఆర్చిని పూర్తి చేయించడం తరగతి గదులను అందంగా తీర్చిదిద్దడం దేశ నాయకుల పటాలను అలంకరించడం అనేకమైన నిర్మాణాత్మకమైన విద్యాపరమైన చైతన్యవంతమైన అవగాహనపరమైన ఆచరణాత్మకమైన కార్యక్రమాలు నిర్వహించి పోలిశెట్టిగూడెం గ్రామ ప్రజల ఆదరభిమానాలు పొంది ప్రశంసించబడ్డారని మండల విద్యాధికారులు జిల్లా విద్యాధికారులు రాష్ట్ర అధికారులు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఈ పాఠశాలకు వచ్చినప్పుడు ప్రసాదరావు యొక్క పరిపాలన విధానాన్ని చూసి ప్రశంసలు కురిపించేవారు ఎలాంటి మానవతా వాదిని మేము సన్మానించడం మా జీవితం ధన్యమైందని ఇలాంటి విద్యావంతులు ఏ జాతి ఏ కులం ఏ ప్రాంతంలో జన్మించిన దేశానికి పట్టుకొమ్మలని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో వడ్డే వెంకటేశ్వర్లు దంపతులు ప్రసాదరావు ఉపాధ్యాయులును ఘనంగా సన్మానించారు కార్యక్రమానికి తీర్దల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, పిఆర్టియు మండల అధ్యక్షులు రమేష్, ఏపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాములు, పిఆర్ టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రబ్బా శ్రీనివాస రావు, ఎంవి.పాలెం ఉపాధ్యాయులు శ్రీనివాస్, సిఆర్ పి హరి, ఏఎన్ఎం గురు భాయి పాఠశాలకు సేవలందించిన చెరుకు రవి పాఠశాల గేటు ఆర్చి నిర్మాణదాత వడ్డే వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని పూర్తి ఖర్చులతో నిర్వహించడం గ్రామస్తులందరూ ప్రశంసించారని తెలియజేశారు అదేవిధంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కొట్టే చిట్టెమ్మను సైతం సన్మానించడం జరిగింది

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో దుప్పట్లు( రగ్గులు) వితరణ



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో ది 6-2-2024 న మన లయన్ సభ్యులు యం. జె. యఫ్. జెల్లా దశరధము డిస్ట్రిక్ట్ జి.యస్.టి కోఆర్డి నేటర్ గారి ఆర్థిక సహకారంతో పెద్దతండా లోని మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం లో రు 8000/- ల విలువ గల దుప్పట్లు( రగ్గులు) వికలాంగులకు పంపిణీ చేయడ మైనది. ఈ కార్యక్రమమునకు అధ్యక్షులు టి. క్రిష్ణారెడ్డి , కార్యదర్శి వేముల హనుమం తరావు, మరియు లయన్ సభ్యులు అత్తలూరి గోవర్ధన్, మేకా దుర్గా నాగేశ్వరరావు, అవోపా క్రిష్ణమూర్తి,సుబ్బారావు, సోమశేఖర్, మాటేటి రవి, వెంకయ్య, వికలాంగుల నిర్వాహకురాలు శ్రీమతి ప్రమీల హాజరు అయినారు. అధ్యక్షులు శ్రీ టి.కృష్ణారెడ్డి

## ముత్యాలమ్మ గుడిలో చోరీ



**సూర్యప్రతినిధి ఖమ్మం :** ఖానాపురం లోని ముత్యాల గుడిలో సోమవారం రాత్రి దొంగలు పడ్డారు అమ్మవారి సంబంధించిన బంగారం గుండ్లు 50,000 నుంచి 60 విలువచేసే వి దొంగలు ఎత్తుకెళ్లారు ఖానాపురం గ్రామ ప్రజలు ఈ దొంగతనాన్ని అరికట్టాలని కోరుతున్నారు రాత్రి పూట ఆకతాయిలు,మందుబాబులు బైకులపై ఇష్టారాజ్యంగా సౌండ్ చేసుకుంటూ తిరుగుతున్నారని ఇటువంటి వాటిని అరికట్టాలని దొంగల్ని చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరుచున్నారు.

## మహాసభలు విజయవంతానికై ర్యాలీ



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్ :** ఈ నెల 11,12 తారీఖులలో ఖమ్మం నయాబజార్ పాఠశాల మైదానంలో నిర్వహించబోయే తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహా సభలకు మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా మహిళా కార్యదర్శి ఉమాదేవి పిలుపునిచ్చారు. మహాసభల ప్రచారంలో భాగంగా మంగళవారం కూసుమంచి, మండల వనరుల కేంద్రం నుండి పాలేరు, మండల కేంద్రం మీదుగా జీళ్లచెరువు వరకు జరిగిన బైక్ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. సమాజమే పాఠశాలలుగా,ప్రజలే విద్యార్థులుగా టిపిటిఎఫ్ సంఘం పనిచేస్తుందని, మహా సభలకు మంచి వక్తలు ఇచ్చే అమూల్యమైన సమాచారంను విని చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో జిల్లా బాధ్యులు రాంకోటి, మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు దేవేందర్, శంకర్ నాయకులు భాస్కర్, నరసింహారావు,వీరన్న,జ్యోతి, భద్రు,వి.యాకయ్య,నాగేందర్,స్వరూప,వెంకన్న,లక్ష్మయ్య,వై.యాకయ్య,దుర్గ,విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ రేవంత్ రెడ్డి పై అనుషిత వ్యాఖ్యలను ఖండించిన

### ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆర్వికట్ల ప్రేమ్ కుమార్



**రఘునాథపాలెం సూర్య మేజర్ :** న్యూస్ ఫిబ్రవరి 6 రఘునాథపాలెం మండలం ఎస్సి సెల్ మండల అధ్యక్షులు అర్వికట్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నిన్న జరిగిన ప్రెస్ మీట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు అతని దిగజారుడు విధానానికి, ఆయన అహంకారానికి నిదర్శనమని మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రోడ్డుమీద కూడా తిరగలేవని హెచ్చరించడం జరిగింది. బాల్క సుమన్ గతంలో కేసీఆర్ కి బానిసగా కుక్క లెక్క కేసీఆర్ వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి నోటికి వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం వెంటపడి నీ భరతం పడతామని కాంగ్రెస్ కార్యకర్తలు కన్నెర్ర చేస్తే నువ్వు ఈ రాష్ట్రంలో కూడా ఉండవని హెచ్చరించడం జరిగింది తెలంగాణలో ఏర్పడిన ప్రజాపాలనను కించపరిచే విధంగా మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ప్రేమ్ కుమార్ హెచ్చరించడం జరిగింది.

## చెరువు మాదారం చెరువులో చేపల వేట పై స్టే..!





**నిలిచిన చేపల వేట. 8 మంది సొసైటీ సభ్యులే...**

**మత్స్య శాఖ ఏడీ ఆంజనేయస్వామి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని చెరువుమాధారం చెరువు లో చేపల వేట సాగించటానికి వీలు లేదని చెరువుమాధారం గ్రామానికి చెందిన 8 మంది సభ్యులు స్టే ను తీసుకొచ్చారు. చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో రాజారాంపేట, చెరువుమాధారం, రాయగూడెం, మంగాపురంతండా గ్రామాలకు చెందిన మొత్తం 832 మంది సభ్యులు ఉన్నారు.కాగా ఇటీవల జరిగిన ఎన్నికలలో సొసైటీ సభ్యులు షేక్ హనీఫ్,షేక్ యాసిన్మియా,పగిడిపత్తి చిన్న బాలయ్య, పసుపులేటి నర్సయ్య, పేరబోయిన గోవిందరావు, దసరాజు వీరబాబు, షేక్ అఫ్జల్ లకు సొసైటీ ఎన్నికలలో ఓటు హక్కు లేకపోవటంతో ఆందోళన చెందారు. కాగా మత్స్య సొసైటీ చెరువులో చేపల వేట సాగించేందుకు అనుమతి కోసం దరఖాస్తులు చేసుకోగా... ఓటు హక్కు కోల్పోయిన సభ్యులు 8 మంది హైకోర్టును ఆశ్రయించారు. తమకు న్యాయం జరిగే వరకు చేపల వేటకు అనుమతి ఇవ్వద్దని కోర్టును ఆశ్రయించి చేను తీసుకొచ్చారు. ఈ విషయంపై మంగళవారం జిల్లా మత్స్యశాఖ ఏవి డి ఆంజనేయస్వామి చెరువు మాదారంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. 8 మంది సభ్యులతో చర్చించారు. 8 మంది కూడా సొసైటీ సభ్యులేనని ఓటు హక్కు లేకపోవడానికి ప్రధాన కారణం సకాలంలో సభ్యులు ఆధార కార్డు ఫోటోలు ఇవ్వనందున ఓటు హక్కును కోల్పోయారని అన్నారు. కానీ మీరంతా సొసైటీ సభ్యులు అని చెరువులో వచ్చే ప్రతి వాటా రణం మీకు అందుతుందని ఏడి ఆ సభ్యులకు నచ్చ చెప్పారు. మొత్తం మీద చెరువు మాదారం చెరువు చేపల వేటకు బ్రేకు పడడంతో మంచి శాఖ సొసైటీ సభ్యులలో ఆందోళన ప్రారంభమైంది. ఆయా గ్రామాల్లో చేపల వేట పై స్టే తీసుకురావడంతో కొంత ఘర్షణలు జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు పిలుపు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి ప్రధాన సెంటర్లో అఖిలపక్ష పార్టీలు,ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహించారు. అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు గోపి,ఉపేందర్,పగిడికత్తుల నాగేశ్వరరావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పగిడికత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను, మతోన్మాదాన్ని యావత్ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మికుల పొట్ట కొట్టిందని విమర్శించారు. మతోన్మాద విధానాలతో ప్రజల మధ్య ఘర్షణలు ప్రేరేపిస్తూ రాజకీయంగా వాడుకుంటుందని మండిపడ్డారు.నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రజాసంపదను దోపిడీ చేస్తుందన్నారు.బ్యాంకింగ్, రైల్వే విమానాలు, ఎల్ఐసిలు వంటి సంస్థలు పరిశ్రమలన్నింటిని ప్రైవేటు పెట్టబడుదారులకు ధారా దత్తం చేసి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని దుయ్యబట్టారు.గతంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ప్రతి ఒక్కరి జీరో అకౌంట్ లో 15 లక్షలు వేస్తానన్న మోడీ 15 రూపాయల కూడా వేయలేదన్నారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ మాట తప్పారన్నారు. అవినీతి,నిరుద్యోగం, పేదరికంతో దోపిడీ మోడీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. విద్యా, వైద్యం, విద్యుత్తు రంగాలన్నీ సంపన్న వర్గాలకు దారాదత్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాల స్థానంలో 12 గంటల పనిని తీసుకొచ్చిందని,కార్మిక సంఘాలను చట్టాలను రద్దు చేసిందన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సమ్మెల చేయకుండా వేతనాలు పెంచకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాలని,16న జరిగే సమ్మెలో ప్రజలు,కార్మికులు భాగస్వాములు కావాలని, ప్రభుత్వ రంగ కార్యాలయాలు హోటల్స్ షాపులు స్వచ్ఛందంగా బంధు చేసేలా చూడాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పగిడికత్తుల రామదాసు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీరెడ్డి ఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య పాల్గొని ప్రసంగించారు.ఈ సదస్సులో ప్రజాసంఘాల నాయకులు ఏటుకూరి రామారావు,రచ్చ నరసింహారావు, చిరాభిక్షం, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, రామదాసు,కట్టుకోల వెంకన్న, బెల్లం లక్ష్మి,దుగ్గి వెంకటేశ్వర్లు,కొప్పుల జానకి, మధు, పెద్దిరాజు నరసయ్య,మందడపు మురళి తదితరులు పాల్గొన్నారు.



# మూడు బిళ్ళలు ఆట పేరుతో చోరీ

### జగన్నాథపురం క్రాస్ రోడ్‌లో దొంగలను పట్టుకున్న పోలీసులు

### ఐదుగురును పట్టుకున్న పోలీసులు

### పరారీలో మరో నిందితుడు

### బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్న పోలీసులు

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసిపి ఎం ఏ రెహమాన్





**వైరాసూర్యమేజర్ న్యూస్ :** వైరా కారులో లిఫ్ట్ ఇస్తా మని చెప్పి మూడు బిళ్ళల ఆట పేరుతో వృద్ధ దంపతుల వద్ద రూ 1.25 లక్షల సొత్తునుచోరీ చేసి పరారైన ఐదుగురు దొంగలను వైరా పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఈ చోరీకి పాల్పడిన వారిలో మరో దొంగ పరారీలో ఉన్నాడు. వైరా పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు చింతకాని మండలం జగన్నాథపురం క్రాస్ రోడ్డు వద్ద టాటా సుమో వాహనంలో ప్రయాణిస్తున్న ఐదుగురు దొంగలను పోలీసులు పట్టుకున్నారు. వైరాలోని సర్కిల్ ఇనస్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నంఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైరా సీఐ నునావత్ సాగర్ తో కలిసి ఎసి పి ఎం ఎ రహమాన్ చోరీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన బండారు ఏడుకొండలు. బండారు నాగేశ్వరరావు. బండారు అచ్చన్న. బండారు తిరుపతిరావు. సత్తెనపల్లి గ్రామానికి చెందిన బిట్ర హనుమంతరావు. లావుడియా శ్రీనివాసరావు నాయక్ ఈ చోరీకి పాల్పడ్డారు. వీరిలో బండారు తిరుపతిరావు పరారీలో ఉండగా మిగిలిన అయిదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వీరంతా ఒక బృందంగా ఏర్పడి దొంగతనాలు. దోపిడీలు. మోసాలకు. పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దొంగతనాలు చేసి పోలీసులకు దొరికిపోతున్నామని తెలంగాణ రాష్ట్రంలో దొంగతనం చేయాలని ఈ దొంగలు నిర్ణయించుకున్నారు. తెలంగాణలో చోరీ చేసేందుకు సత్తెనపల్లిలో శ్రీ ఉమామహేశ్వర ఆటో కన్సల్టెన్సీలో ఏపీ 07 టీవీ 1659 నెంబర్ గల టాటా సుమో వావానాన్నికొనుగోలు చేశారు. ఈ వాహనంలో ఆరుగురు దొంగలు ఈనెల 2 వ తేదీన మధ్యాహ్నం 2-30 గంటలకు వైరా బస్టాండ్ కు వచ్చారు. వైరా బస్టాండులో జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు వాంకుణోతు కేతా నాయక్. బాలీలను చూశారు. బాలి మెడలో ఉన్న బంగారు గొలుసును గమనించిన ఆ వృద్ధ దంపతులను ట్రాప్ చేశారు. బస్సు కై ప్లాట్ ఫామ్ పై ఎదురుచూస్తున్న ఆ దంపతుల వద్దకు దొంగలు బండారి ఏడుకొండలు. లావుడియా శ్రీనివాసరావు నాయక్. వెళ్లి వారితో మాటలు కలిపారు. తాము కారులో కొత్తగూడెం వెళ్తున్నామని జూలూరుపాడు లో మిమ్మల్ని దింపుతామని వృద్ధ దంపతులను బస్టాండ్ బయటకు తీసుకువచ్చి అప్పటికే సిద్ధంగా ఉంచిన టాటా సుమో వాహనములో ఎక్కించారు. ఆ వృద్ధ దంపతులను కారు మధ్య సీట్లో కూర్చోబెట్టారు అనంతరం కారు ప్రయాణం చేస్తుండగాముందు రెండు సీట్ల మధ్య ఓ చెక్కను ఏర్పాటు చేసి దొంగలు మూడు బిళ్ళల ఆటను మొదలుపెట్టారు. ముందుగా కేత నాయక్ తో 50 రూపాయలు ఆటలోపెట్టించి రెండు రెట్లు డబ్బులు వచ్చాయని అతడిని నమ్మించారు. ఆ తరువాత వృద్ధుడితో 5000 రూపాయలు ఆటలో పెట్టించి5000 వేల రూపాయలు పోయాయని వృద్ధుడికి తెలిపారు. అనంతరం కేత నాయక్ భార్య బాలి మెడలోని బంగారు గొలుసును ఆటలో పెట్టాలని దుండగులు ఒత్తిడి చేశారు. దీంతో కేత నాయక్ తన భార్య మెడలోని బంగారు గొలుసును తీయించి ఆటలో పెట్టాడు. వెంటనే ఆటవేసి ఈ ఆటలో నువ్వు ఓడిపోయామని చెప్పి గొలుసునుకూడా తీసుకున్నారు. కారు తల్లాడ నుంచి సత్తుపల్లి వైపు వెళ్ళటాన్ని వృద్ధ దంపతులు గమనించి జూలూరుపాడు వెళ్ళేది ఇటు కాదని గొడవకు దిగారు. దీంతో దొంగలు ఆ దంపతులను అరిస్తే మిమ్మల్ని కొట్టి చంపుతామని బెదిరించి తల్లాడ లోని సత్తుపల్లి రోడ్ లో కారు నుంచి బయటకు నెట్టేశారు. బంగారు గొలుసును విక్రయించి ఎవరి వాటాను వారు తీసుకోవాలని దొంగలు భావించారు. అందులో భాగంగా మంగళవారం మరో దొంగతనం చేసి గతంలో చేసిన బంగారు గొలుసును అమ్ముకుందామని ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వస్తుండగా విశ్వసనీయ సమాచారంతో టాటా సుమో లో ప్రయాణిస్తున్న ఐదుగురు దొంగలను చింతకాని మండలం జగన్నాథపురం క్రాస్ రోడ్ వద్ద వైరా సీఐ ఎన్ సాగర్. వైరా తల్లాడ ఎస్సైలు మేడా ప్రసాద్ బి కొండలరావు పోలీస్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. దొంగల వద్ద నుంచి మూడు తులాల బంగారు గొలుసు. మూడుముక్కలాడే మూడు బిళ్ళలు రెండు సెల్ ఫోన్లు టాటా సుమో వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పరారీలో ఉన్న బండారి తిరుపతిరావు కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ చోరీని ఛేధించేందుకు మూడు రోజులు నిద్రాహారాలు మాని కష్టపడిన వైరా సీఐ సాగర్ .వైరా తల్లాడ ఎస్సైలు మేడ ప్రసాద్. బి కొండలరావు లను వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ ప్రత్యేకంగా అభినందించారు. కేసును ఛేదించిన వైరా తల్లాడ ఎస్ఐలతో పాటు పోలీసు సిబ్బందికి వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా తల్లాడ ఎస్సైలు మేడ ప్రసాద్ బి కొండలరావు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌తో బిఆర్ఎస్ నాయకుల సమావేశం



**ఖమ్మం సూర్య బ్యూరో :** మంగళవారం సాయంత్రం నంది నగర్ నివాసం లోని బిఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నివాసంలో జరిగిన సమావేశంలో ఛలో నల్గొండ భారీ బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి కేసీఆర్ పలు సూచనలు చేశారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల ముఖ్య నేతలు, సమన్వయకర్తలతో విడివిడిగా బిఆర్ఎస్ అధినేత సమావేశాలు నిర్వహించారు. కృష్ణా నది పై తెలంగాణ ప్రాజెక్టులు, నీటి హక్కులను హరించేదిశగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సంస్థ కేఆర్ఎంబి కి అధికారాలు అప్పగించడం ద్వారా జరగబోయే దుష్పరిణామాలను ఖండిస్తూ%ొా%తెలంగాణ సమాజానికి వివరించేందుకు నల్లగొండ పట్టణంలో ఈనెల 13న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను అధినేత వారికి వివరించారు.

## గృహజ్యోతికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జిరాక్స్‌లు అందించండి

### విద్యుత్ శాఖ ఏఈ. కె. రామారావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గృహా జ్యోతి పధకం ను పొందుటకు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు ఆధార్కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్ ను అందించాలని నేలకొండపల్లి విద్యుత్ శాఖ ఏఈ కె.రామారావు కోరారు. మండల కేంద్రంలోని తన చాంబర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పధకం పై విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పొందుట కొరకు మీ ఇంటికి వచ్చే రీడింగ్ బిల్లర్ కు ఆధార్ కార్డు,రేషన్ కార్డు చూపించిన సరిపోతుందని అన్నారు.సొంత ఇళ్లు లేని వారు కిరాయి ఇంట్లో ఉన్న విద్యుత్ వినియోగదారులు కూడ అర్హులే అన్నారు. వారు కూడ విధిగా అందించాలని సూచించారు.ఆధార్ కార్డు, రేషన్ కార్డు,ఫోన్ నెంబర్ ను ఇంటి సర్వీస్ నెంబర్ ను లింక్ చేయనున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఇంటికి సంబంధించిన ఓనర్షాపు మారదని అన్నారు.ఒకవేళ ఇంటి వద్ద లేని పక్షంలో ఒక పేపర్ మీద వివరాలు రాసి మీటర్ వద్ద ఉంచగలరని పేర్కొన్నారు.కావున అర్హత కలిగిన వారు పథకమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ లాంఛనాలతో ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వర్ధంతి నిర్వహిస్తామని ప్రకటన చేయటం హర్షణీయం



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 6 ఖమ్మం నగరం తెలంగాణ ప్రభుత్వం చలనచిత్ర కళాకారులకు తెలంగాణ రాష్ట్ర కళాకారులకు గాయకులకు రచయితలకు అందించే నంది అవార్డులను పేరుమార్చి ప్రజా యుద్ధనౌక ప్రపంచ కళాకారుడు రచయిత ప్రజాకవి అయినటువంటి గద్దర్ పేరు మీద అవార్డు ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని యూనిటీ ఆఫ్ మాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరము గద్దర్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వ లాంఛనాల ప్రకారంగా నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ప్రకటించడం దళిత బహుజన సమాజానితో పాటు సమస్త తెలంగాణ సమాజానికి ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు ప్రగతిశీల శక్తులకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. గద్దర్ చేసినటువంటి శ్రామికవర్గ ప్రజల పోరాటాలే ఇందుకు నిదర్శనం అని అన్నారు తన ఆటపాటలతో బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలను ప్రపంచ పాలకవర్గం నాయకులకు ఇండియన్ పాలకవర్గ నాయకులకు కనువిప్పు కలిగే విధంగా ధూమ్ దాం ఆటపాటలతో చాటి చెప్పిన వ్యక్తి గద్దర్ అని సందర్భంగా పేర్కొన్నారు తన శ్రమ ఫలితమే నేటి సమాజంలో పోరాట యోధులకు ఉద్యమకారులకు చలనచిత్ర కళాకారులకు అవార్డు రూపంలో అందుతుందని అన్నారు ఇది ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల హృదయాలను గెలుచుకున్నారని ప్రజల పాలన అంటే ఇదేనని రేవంత్ రెడ్డి నిరూపనతో గెలుచుకుంటున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫ్ మాల జిల్లా నాయకులు తురక నాగేశ్వరావు, చింతమల సుందర్రావు, ఏజ్జు ఏలియా తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు